ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No 74003

DIRECTOR OF INFORMATION & PUBLICITY
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD
NEWS PAPER RECORDS
FILE COPY

Regd: A-394

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాజుయల్	99 అం॥ వరకు	
కంటాక్టు	కాలం అం, 1కి	4-00
	(100 అం, 12 నెలలు ,,	3-00
కంపెనీలు, టెండర్లు, కోర్టు నోటీసులు	,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

110002

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు. 2-85	రు 2-25

సంపుటి: 1 సంచిక: 94 :: సికిందరాబాద్, 3-1-1961 మంగళవారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

యూనిటీ ఫ్రంటు ప్రముఖులలో కొందరిపై శిక్షణా చర్య సంభవం

"నోటీసులు" ఇవ్వడానికి కాంగ్రెస్ పక్ష కార్యవర్గం తీర్మానించేసూచన

(o)

ముఖ్యమంత్రి ఫిర్యాదుపై అగ్రనాయకుల సలహా

హైదరాబాదు, జనవరి 2

ఆంధ్ర శాసనసభ కాంగ్రెసు పక్షంలో ఒక వర్గంగా ఏర్పడి నాయకునిలో అవిశ్వాసాన్ని సూచించే పత్రంమీద సంతకాలను సేకరిస్తున్న యూనిటీఫ్రంటు ప్రముఖులలో కొందరికి త్వరలోనే క్రమశిక్షణ చర్య నోటీసులు ఇస్తారని తెలుస్తున్నది. ఈ నెల 10 వ తేదీ జరిగే కాంగ్రెసు పక్ష కార్యవర్గ సమావేశం యూనిటీఫ్రంటు కార్య కలాపాలను చర్చిస్తుంది. ఆ తరువాత ఈ నోటీసులు ఇవ్వడం జరుగుతుంది.

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య కాంగ్రెసు అగ్రనాయకులకు యూనిటీఫ్రంటు వారి చర్యలను గురించి వాకిసినట్లు, దానిపై శ్రీ భీజర్ ముఖ్యమంత్రికి సమాధానం ఇస్తూ కాంగ్రెసును చిచ్చిన్నం చేసేవారిపై నిర్దాక్షిణ్యంగా చర్యలు తీసుకోవలసిందే అని చెప్పినట్టు తెలుస్తున్నది. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మల్లిఖార్జున్ కూడా కాంగ్రెసు అధ్యక్షునికి వ్రాశారట. వారివద్దనుంచి ఇంకానమాధానం వచ్చినట్లు కన్పించదు. అయితే అన్ని విషయాలను నాయకులు భావనగర్ లోచర్చించ వచ్చునని శ్రీ సంజీవ రెడ్డి శ్రీసంజీవయ్యకు వ్రాసినలేఖలో యూనిటీ ఫ్రంటు చర్యలపై చేసిన ఫిర్యాదులకు కూడా సమాధానం ఇందనీ అంటున్నారు

మంత్రివర్గ పక్షం, వారు ఇక మీదట కొంత కఠినంగా పట్టుదలతో ప్రవర్తిస్తారని, అయిదారుగురున్ని కాంగ్రెస్ పక్షంనుంచి బహిష్కరించడం కూడా జరగ వచ్చు నని అంటున్నారు.

పత్రికల 'రిపోర్ట్'పై ఫిబ్రవరి 8 న విచారణ.

న్యూఢిల్లీ, జనవరి 2

పత్రికల పేజీలను బట్టి చదలను నిర్ణయించే చట్టంపై పూనా సంస్థ శకలో పత్రిక సమర్పించిన కోర్టులో దాఖలుచేసిన రిట్ దరఖాస్తును ఫిబ్రవరి 8 వ తేదీన విచారించ డానికి కాన్‌స్టిట్యూషన్ బెంచి నేడు నిశ్చయించింది.

అల్జీరియాలో శాంతిస్థాపన

కృషిచేస్తానని శ్రీ డీగాల్ ప్రకటన

పారిస్, జనవరి 2

అల్జీరియాలో 1961 వ సంవత్సరంలో శాంతి నెలకొల్పడానికి ప్రయత్నం చేస్తానని ఫ్రాన్సు అధ్యక్షులు జనరల్ డిగాలే గత శనివారం సాయంత్రం నూతన సంవత్సర సందేశంలో ప్రకటించారు.

నూతన సంవత్సరంలో అల్జీరియాలో శాంతి నెలకొనాల తద్వారా అక్కడి ప్రజలు స్వేచ్ఛగా తమ భవిష్యత్తును నిర్ణయించుకుని 'అల్జీరియనుల అల్జీరియా' ఉద్యమం అన్నాలని ఆయన ఆ సందేశంలో పేర్కొన్నారు.

ఆ విషయంలో తన విధానాన్ని సంపూర్ణంగా జనపరిచాలని, అది ఒక్కటే సన్నిహితమైన మార్గమని ప్రస్తుతం నడుస్తున్న పద్ధతి అందరికి సష్టదాయకమేనని ఆయన అన్నారు.

ఫ్రాన్సునుండి సంపూర్ణంగా తన తంతులు చేసుకోకుండా దేశంలో స్వతంత్రప్రతిత్తిగల ఒక భాగంగా ఉండాలని ఆయన అల్జీరియనులకు విజ్ఞప్తి చేశారు.

అల్జీరియాలో ఉన్న ఫ్రెంచి జాతీయులు ప్రస్తుత విధానంవల్ల ఆ దేశం ప్రాంతం దేశానికి మూలమయ్యే ప్రమాదం ఉందని, దేశం యువ్వ పేరుతు ఆ దేశాన్ని మరిచిపోకుండా కృషి చేయాలని జనరల్ డిగాల్ విజ్ఞప్తి చేశారు.

తన విధానంయందు ఫ్రెంచి ప్రజలు సంపూర్ణ అంగీకారాన్ని ప్రకటించినట్లయితే తన ప్రభుత్వం పార్లమెంటు, సైన్యం అన్ని ఉద్దేశాలు లక్ష్యంవైపు ధైర్యంగా పురోగమించ గలవని ఆయన అన్నారు.

భావనగర్ మహాసభలో కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక కు తుది రూపు

(o)

ప్రణాళికా బద్ధమైన ఆర్థిక ప్రగతి ద్వారా సోషలిస్టు సమాజలక్ష్యం పునరుద్ఘాటన

(o)

తగు సమయంలో ప్రచురించటానికి కార్యవర్గమునకు అధికారమిచ్చే సూచన

సర్దార్‌నగర్, జనవరి 2

రానున్న సాధారణ ఎన్నికల సందర్భంలో కాంగ్రెసు పక్షం ప్రకటించనున్న ఎన్నికల ప్రణాళికను విషయ నిర్ణాయక సంఘం పరిశీలించి, మహాసభకు ప్రతిపాదిస్తుందని; ఆ సభ ముసాయిదాను ఆమోదించి తగు సమయంలో ప్రకటించ వలసిందిగా కార్యవర్గానికి అధికారమిస్తుందని తెలుస్తున్నది.

రాష్ట్రాలలో కాంగ్రెసు నాయకుల మధ్య గల వివాదాలను గురించి రహస్య చర్చలు జరుగగలవని కూడ ఒక అభిప్రాయమని వ్రాశారు వెల్లడయింది.

కాంగ్రెసు పక్షం ఎన్నికల ప్రణాళికలో యా దిగువ అంశాలు ప్రముఖంగా ఉంటాయి. సామ్యవాద సమాజ సృష్టి, ప్రణాళిక బద్ధమైన ఆర్థికప్రగతి ద్వారా దేశానికి ఉజ్వల భవిష్యత్తును సాధించగలమని పేర్కొంటారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణ, జాతీయ సమైక్యతను భద్రంగా పటిష్టం చేసుకోవలసిన అవశ్యకతలను గురించి ప్రజలకు విజ్ఞప్తి చేస్తారు.

ఈ విషయాల చర్చ సందర్భంలో శ్రీ నెహ్రూ దేశంలో తలెత్తిన కుల, ప్రాంతీయ వివక్షతలను, కక్ష్యలను గురించి ప్రసంగిస్తారని, "పంజాబీ సుబా-అకాలీల ఉద్యమం" మొదలైన సమస్యలపై కాంగ్రెసు వైఖరిని వివరిస్తారని ఈ అభిజ్ఞుని ద్వారా తెలుస్తున్నది.

జాతీయ సమైక్యతాంశాన్ని చర్చించేటప్పుడు రాష్ట్రాలలో కాంగ్రెసు వాదుల మధ్య ఏర్పడిన వివాదాల సమస్యలు బహిరంగంగా ప్రస్తావింపబడగలవని ఒకరు చెప్పగా, మరొకరు ఇలాంటి వ్యవహారాలు ఈసారి కూడ రహస్య చర్చలలోనే ప్రస్తావనకు వస్తాయని అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి తయారుచేసుకున్న అధ్యక్షోపన్యాసంలో పక్షాంతర్గత కక్ష్యల ప్రస్తావన వున్నదని, కార్యదర్శి తయారుచేసిన నివేదికలో సమైక్యతా ఉద్బోధనున్నదని అగ్రనాయకులొకరు చెబుతున్నారు.

విదేశ వ్యవహారాలు

విదేశ వ్యవహారాలకు సంబంధించిన తీర్మానానికి కార్యవర్గం రేపు తుదిరూపం ఇస్తుంది. విషయ నిర్ణాయక సంఘం 4వ తేదీనుంచి సమావేశమై వివిధ తీర్మానాలను పరిశీలించి, సభాచర్చకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తుంది.

(మిగతా 4 వ పేజీలో)

లావోస్‌సమస్యపై "సీటో" చర్చ

బాంగ్‌కాక్ జనవరి 2

లావో విషయం చర్చించడానికి "సీటో" సభ్యదేశాల ప్రతినిధులు నేటి మధ్యాహ్నం ఇక్కడ సమావేశమౌతారని ఆ సంఘప్రతినిధికర్త ఒకరు వెల్లడించారు.

నెహ్రూతో చర్చకు ఫతేసింగ్ సమ్మతి

అమృతసర్, జనవరి 2

పంజాబీ సుబా ఆందోళన ఫలితంగా ఉత్పన్నమైన అన్ని సమస్యలను గురించి ప్రధాని నెహ్రూను కలుసుకుని ముచ్చటించుటకు సాంత్ ఫతేసింగు నేడు సమ్మతించారు.

"ఆ ఆందోళన ఫలితంగా ఉత్పన్నమైన సమస్యలను గురించి సంప్రతింపులు జరుపుటకు ప్రధాని అనువైన పరిస్థితులను కల్పిస్తే వారిని కలిసి ముచ్చటించుటకు సంసిద్ధంగానే వున్నాను" అని సాంత్ ఫతేసింగ్ నేడు ఒక పత్రికా ప్రకటన చేశారు.

ఆ ప్రకటనాంశాన్ని భావనగర్‌లో ప్రధాని నెహ్రూకు తంతి ద్వారా తెలియపర్చారు. శ్రీ నెహ్రూ సమాధానం వచ్చిన తర్వాత ప్రాయోపవేశం విరమించేది లేనిది నిర్ణయించుకుంటారు.

డాల్మియా శిక్ష ఖాయపరుస్తూ పంజాబ్ హైకోర్టు నిర్ణయం

అపీలు చేసుకోడానికి అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ, జనవరి 2

సెషన్సు జడ్జి తమకు విధించిన శిక్షలను రద్దు చేయాలని కోరుతూ శ్రీరామకృష్ణ డాల్మియా, భోఖానీ, గుర్‌హా, విష్ణుప్రసాద్ గారలు పెట్టుకున్న అపీలు దరఖాస్తులను పంజాబ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ జి. డి. ఖోస్లా నేడు నిరాకరించారు.

డాల్మియాకు సెషన్సుజడ్జి రెండు సంవత్సరాల శిక్ష విధించారు. భోఖానికి రెండు సంవత్సరాల కఠిన శిక్ష, గుర్‌హాకు ఆరు నెలలు కఠిన శిక్ష, విష్ణు ప్రసాద్‌కు రూ.5000 జరిమానా విధించారు.

తమ ఉత్తర్వులపై అపీలు చేసుకోడానికి అనుమతి కోరే దరఖాస్తు నుగూడ ప్రధాన న్యాయమూర్తి నిరాకరించారు.

విధించిన శిక్షలు చాలవనీ, అవి పెంచాలని ప్రభుత్వం తరఫున పెట్టిన దరఖాస్తును గూడ నిరాకరించారు.

ఖాండ్వా నుంచి హింగోలీకి రైలు

కేంద్రమంత్రి చే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జనవరి 2

కేంద్రరైల్వేలో 188 మైళ్ళ పొడవైన ఖాండ్వా – హింగోలీ రైలు మార్గానికి రైల్వే మంత్రి, శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు కాలావద్ద ప్రారంభోత్సవం జేశారు.

ఈ రైలుమార్గం నిర్మాణం 1954 లో ప్రారంభమైన నాటినుంచి, వివిధ దశలలో యిందులో దాదాపు 115 మైళ్ళనిడివైన రైలుమార్గంలో రైలుబళ్ళు నడుస్తున్నాయి. మిగిలిన 98 మైళ్ళ నిడివైన రైలుమార్గంలోని అమ్లాఖుర్దు, అకోలాలమధ్య 1960 నవంబరు 1 నుండి సరుకు బళ్ళు నడుస్తున్నాయి, రేపటినుండి ఈ రైలుమార్గంలో ప్రయాణీకుల రైలు కూడా నడుస్తున్నాయి.

ఖాండ్వా – హింగోలీ రైలుమార్గం మధ్యప్రదేశ్, విదర్భ, మరాఠాడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలమధ్య మీటరుగేజి రైలుమార్గానను కలుపుతుంది.

వంతెనమీద ట్రాలీ పడిపోగా రైల్వే అధికారి దుర్మరణం

(o)

నల్లగుట్ట దుర్ఘటనలో మరి ముగ్గురికి స్వల్పంగా గాయాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాదు, జనవరి 2

నల్లగుట్ట రైలు వంతెన మీద మోటారుట్రాలీ తల్లకిందులు, కాగా, 15 అడుగుల ఎత్తున ఉన్న ఆ రైలు వంతెన మీద నించి తల్లకిందులుగా పడి, సెంట్రల్ రైల్వే డిప్యూటీ చీఫ్ సిగ్నలర్ (బొంబాయి) శ్రీ ఏ. శ్రీనివాసశాస్త్రి తల పగిలి నిన్న దుర్మరణానికి లోనయ్యారు.

ఆ ట్రాలీలోనే ప్రయాణం చేస్తున్న మరి ఇరువురు రైల్వే అధికారులకు, ఒక జవానుకు స్వల్పంగా దెబ్బలు తగిలాయి.

హైదరాబాదు నుంచి శనివారం సాయంత్రం 5 గంటలకు రైల్వే ట్రాలీలో వారంతా వస్తూంటగా యీ దుర్ఘటన జరిగింది.

దెబ్బ తగిలిన కాసేపటివరకు స్పృహలోనే వున్న శ్రీ శ్రీనివాసన్‌ను గాంధీవైద్యాలయానికి తీసుకవెళ్ళారు. అక్కడనుంచి ఉస్మానియా వైద్యాలయానికి తీసుకవెళ్ళారు.

తండ్రితోపాటు పట్టణం చూద్దామని బొంబాయినించి బయలుదేరి వచ్చిన ఆయన 13 సంవత్సరాల కుమారుడు ఈ ప్రమాదం జరిగిన సమయంలో స్టేషన్‌లో రైలుగుట్టలో ఉన్నాడు. శ్రీ శ్రీనివాసన్ భార్య, మామ ఇతరబంధువులు ఈ దుర్వార్త విన్నదంతోనే హైదరాబాదుకు బయలుదేరి వచ్చారు.

ఆదివారం యిక్కడే దహన సంస్కారాలు జరిగాయి.

"అర్థంకాని రచనలు నేటి ఉద్గ్రంథాలు"

బొంబాయి, జనవరి 2

ఈ నాడు గొప్ప రచయితంటే ఎలాంటి వాడు?" ఈ ప్రశ్నకు భారతప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నిన్న రవీంద్రనాథ్ టాగోరు శతవర్ధంతి ఉత్సవాలను ప్రారంభిస్తూ తనకు తానే వేసుకుని సమాధానం చెప్పారు.

"గొప్పగొప్ప సమాసాలతో కఠినమైన భాషను ఉపయోగించి గొప్ప గొప్ప వాక్యాలు వ్రాసి గొప్ప గ్రంథాలు రచించిన వారే గొప్పరచయితలని చాలా మంది రచయితలు భావిస్తున్నారు. ఈ గొప్పరచయితలు వ్రాసిన గొప్పగ్రంథాలు, వారూ, వారి అనుచరులూ చదువుకుని మురిసిపోవడానికి తప్ప మరెందుకూ పనికిరావు. నేడు దేశంలో రచయితలు, ముఖ్యంగా హిందీరచయితలు, ఈ భావదారిద్ర్యంతో కొట్టు మిట్టాడుతున్నారు" అన్నారు. శ్రీ నెహ్రూ.

రంగూన్‌కు చైనా ప్రధానిరాక

రంగూన్, జనవరి. 2

చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లై నేడిక్కడకు వచ్చారు. వారు ఒక వారం రోజులహాటుబర్మాలో సౌహార్ద్ర పర్యటన నెరపుతారు. వారితో పాటు చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్‌ఇ కూడా ఇక్కడకు వచ్చారు.

కివులో యుద్ధ విరమణ

లియోపాల్డు విల్లి, జనవరి 2

రండాంగ్ – ఉరుండి ప్రాంతంలోను, కివురాష్ట్రంలోను పోరాటం ఆగిపోయిందని ఐక్యరాజ్య సమితి అధికారి నేడు ప్రకటించారు.

శ్రీ లుముంబా అనుయాయులు, వ్యతిరేకులు ఆ ప్రాంతాలలో తలపడి పోరాటం సాగించారు. ఆ ప్రాంతాలలోని పరిస్థితులను బట్టి పరిపరి విధాలైన వార్తలు వస్తున్నాయి.

కల్వల్ మొబుటు సేనలు నిన్న మధ్యాహ్నం నుంచి కివూరాష్ట్ర రాజధాని నగరమైన బుకావు పద్దనున్న సైనిక శిబిర చెప్పుచేతలలో వున్నట్లు రుఅండా – ఉరుండి రాజధాని నగరమైన ఉసుంబుర నుంచి వచ్చిన వార్తలను బట్టి తెలుస్తున్నది.

శ్రీ లుముంబా పక్షానికి చెందిన కివూ సైన్యాలు, కల్వల్ మొబుటు పారాచూట్ దళాలకు చెందిన 60 నుండి బంధులను పట్టి బంధించామని అంటున్నారు. అందులో ఏడు మందుగుగు సమితి బలాలలోని ఐరిరియా దళంవారి శరణుజొచ్చినట్లు సమితి అధికార్లు వెల్లడించారు. రుఅండా – ఉరుండాలోని జిల్లియం అధికారి పు మూడు 50 మంది ముబుటు బందులను నిరాయుధులను జేశారని, పోరాటంలో నాలు పదిన 20 మంది జిల్లియనులకు చికిత్స చేస్తున్నట్లు సమితి అధికార్లు పేర్కొన్నారు.

తొలివార్తలు

శ్రీ లుముంబా అనుయాయి దళాలకు, కల్వల్ మొబుటూ దళాలకు కివు రాష్ట్రంలోని బుకావు దగ్గరి ఘంగుసు పంతెన పద్ద నిన్న యుద్ధం ప్రారంభ మైందని అధికార పూర్వకంగా ఇక్కడి తెలియ పర్చింది.

సమితి ఉన్నత కార్యవర్గ ఉత్తరువులను ధిక్కరించి ముబుటూ సైనికులు రుఅండా ఉసుంబురా విమానాశ్రయం

(మిగతా 4 వ పేజీలో)

సర్దార్ నగర్ కు కాంగ్రెస్ అధ్యక్షుని రాక

విమానాశ్రయం వద్ద ఘన స్వాగతం

సర్దార్ నగర్, జనవరి 2

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడికి వచ్చారు. జాతీయ కాంగ్రెస్ 66 వ మహా సభ సన్నాహ సంఘాధ్యక్షుడు శ్రీ థాకూర్ భాయి దేశాయి, శ్రీ యు. ఎస్. ఢేబర్, శ్రీ బలవంత రాయ్ మెహతా మరియు కాంగ్రెసు ప్రముఖులు శ్రీ రెడ్డికి బాపు నగర్ విమానాశ్రయం వద్ద స్వాగతం పలికారు.

శ్రీ రెడ్డి సెంట్, కాంగ్రెస్ కార్యదర్శులు శ్రీ సాదిక్ అలి, శ్రీ జి. రాజగోపాలన్, కూడా వచ్చారు.

శ్రీ రెడ్డి విమానాశ్రయంవద్దనుంచి గాంధీ ఆశ్రమానికి వెళ్లి అక్కడనుండి ఆయన ఊరేగింపుతో సర్దార్ నగర్‌కు తీసుకు వెళ్లారు.

ఊరేగింపుకుముందు అధ్యక్షునికి గాంధీస్మృతి వద్ద ఘనమైన సన్మానం జరిగింది. అధ్యక్షులు స్మృతి మందిరానికి రాజాన్ సుబాష్ సాంప్రదాయానుకూలంగా పనితలు రెడ్డి మీద పుష్పాలు ఖాండాలు పెట్టుకొని వారికి స్వాగతం పలికారు. స్మృతి మందిరం భావనగర్ మధ్యలో వున్నది. ఆ మందిరంలో మహాత్మా గాంధీ జీవితాన్ని అభివర్ణించే చిత్రకళ క్రమానుగతంగా ఏర్పాటు జేశారు.

ఊరేగింపు సాగేముందు శ్రీ రెడ్డి గాంధీ స్మృతిమందిరంలోని వివిధ విభాగాలను సందర్శించారు. ఊరేగింపు నగరవీధులగుండా సాగి బహిరంగ సభ జరిగింది. అధ్యక్షులు శ్రీ రెడ్డి కారులో సర్దార్‌నగర్ క్యాంపుకు వెళ్ళారు.

బాస్రాలో కమ్యూనిస్టు కార్యాలయాలకు నోటీసు

బాగ్దాద్, (ఇరాక్) జనవరి 2

ఇరాక్ సైనిక గవర్నరు జనరల్ నజీఎల్ అబ్ది ఉత్తరువుల ననుసరించి బాస్రాలోని విద్యార్థి కమ్యూనిస్టు సంఘం మహిళల సంఘం కార్యాలయాలకు నోటీసు వేసినట్లుగా "అల్ అక్బార్" పత్రిక నిన్న ప్రకటించింది.

ఇందుకు కారణాలు తెలియడం లేదుగాని ఆ రెండుసంస్థల ఆస్తులను వశం చేసుకోడానికి ప్రభుత్వంచర్యలు తీసుకుంటున్నదని తెలుస్తోంది.

విరాళాల సంఘం అధ్యక్షులుగా డా. వి. ఎస్. కృష్ణ నియామకం

న్యూఢిల్లీ, జనవరి 2

ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలరు, యూనివర్సిటీ గ్రాంట్లు కమీషను సభ్యులు అయిన డాక్టరు వి. ఎస్. కృష్ణగారు 1961 జనవరి 14 వ తేదీనుంచి యూనివర్సిటీ గ్రాంట్లు కమీషను అధ్యక్షులుగా భారతప్రభుత్వం నియమించింది. జనవరి 14 వ తేదీన డాక్టరు వి. డి. దేశ్‌ముఖ్ కమీషను అధ్యక్షి పదవి నుంచి రిటైరు అవుతారు.

డాక్టరు కృష్ణ 1949 నుంచి ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలరుగా పనిచేస్తున్నారు. ప్రముఖ విద్యావేత్త, డాక్టరు కృష్ణ అక్స్‌ఫర్డు యూనివర్సిటీ విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించారు. అనేక సంవత్సరాలుగా ఆయన విశ్వవిద్యాలయ విద్యకు సంబంధించిన వ్యవహారాలలో శ్రద్ధాసక్తులు ప్రదర్శిస్తున్నారు.

అదోని, జనవరి 2

అదోని తొళ్ళ పారి శ్రామికుల సహకార కుటీర పరిశ్రమల సంఘం రోసం విరూపాక్ష పురంలో నిర్మించిన నూతన భవనానికి ఈ నెల 4వ తేదీన ప్రారంభోత్సవం జరుగుతుంది.

లంక ప్రధాని బొరంగాబాదు రాక

బొరంగబాదు, జనవరి 2

అజంతా గుహలను సందర్శించడానికి భోపాల్‌నుండి ఇక్కడకు వచ్చిన లంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకకు ఘన స్వాగతం ఇచ్చారు.

బొరంగాబాదు, మేయర్ శ్రీమతి ద్వారకాదాస్ పటేల్, ప్రాంతీయ కమీషనర్ శ్రీ జి. సాల్పి తదితర అధికారులు శ్రీమతి బండారు నాయకేను విమానాశ్రయంలో కలుసుకున్నారు.

ఆంధ్రాభ్యుదయోత్సవాల నాటికల పోటీలు

హైదరాబాద్, డిసెంబరు 2

పదకొండవ ఆంధ్రాభ్యుదయోత్సవాలు నిర్వహిస్తున్న వివిధపోటీలలో "అంతర్ కళాశాలల నాటికల" పోటీ జనవరి 3, 4, 5 తేదీలలో ఉస్మానియ మహిళా కళాశాల ఆవరణలో సాయంకాలము 5-30 నుండి జరుగును. కాన నాటికను ప్రదర్శించే కళాశాలవారు తమనాటిక ఏరోజు వున్నదో శ్రీ రఘురామ్ రావు (న్యూ సైన్సు కళాశాల) గారి నుండి తెప్పించుకొని నిశ్చలమునకు విచ్చేయాలని శ్రీ. వి. ఏ. వి. చాందిల్య తెలియజేస్తున్నారు.

పంచాంగం
మంగళవారం
3, జనవరి 1961

శ్రీ శార్వరి సం॥ర వుష్య బహుళ పాడ్యమి ఉదయం 7-8 వరకు. పునర్వసు ఉదయం 11-35 వరకు వర్జ్యం రాత్రి 8-37 మొదలు 10-25 వరకు.

వ్యాపారస్తులకు:- వెండి, బంగారాలు మధ్యాహ్నం చురుకుగా ఉండును. ప్రత్తి నూలు తేజి నూనె దినుసులు ఒడుదుడుకుగా ఉండును మిర్చి, కొబ్బరి, పసుపు తేజి. చింతపండు. బెల్లం అమ్ముట లాభం

రైతులకు:- పశువులు కొనుట, అమ్ముట. పొలములకు బలము చేయుటకు, పట్టాలు. ట్రాన్సుపర్టు వగైరాలకు, ధాన్యం కొనుటకు అనుకూలము.

మంచి చెడ్డలు: అధికారులను కలుసుకొనుటకు, దావాలు దాఖలు చేయుటకు, బాకీలు వసూలు పరచుటకు, వ్యాపారవృద్ధికి, సొంత ఉద్యోగములో చేరుటకు, ప్రయాణాలకు అనుకూలము.

అదృష్ట సంఖ్యలు: 8-9-0.

ఆంధ్రభూమి

మంగళవారం, డిసెంబరు 3, 1961

ఆంధ్రలో పరిశ్రమలు

తృతీయప్రణాళికా కాలంలో కేంద్ర ప్రభుత్వ పరంగా

ఆంధ్రప్రదేశ్‌లో ఒక భారీ పరిశ్రమ స్థాపన తథ్యం అని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి రాజధానిలో పారిశ్రామిక ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తూ వెల్లడించారు. వీరి ప్రకటన ఆంధ్రులను అంతగా ఉత్సాహపరచదు. ఇలాంటి ప్రకటనలకు ఆంధ్రులు అలవాటు పడిపోయినారు. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి విషయంలో కేంద్ర వాగ్దానాలు ఒక్కటి పాలింపబడ లేదు. అందు వల్ల ఏ పరిశ్రమ విషయంలో అయినా వని ప్రారంభం అయ్యే వరకూ కేంద్ర మంత్రుల ప్రకటనలో విశ్వాసం కలగదు. శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రసంగం ఆ అనుమానాలను తొలగించేందుకు తోడ్పడ్డం లేదు.

ఆంధ్ర ప్రదేశ్‌లో భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీని స్థాపించేందుకు గల అవకాశాలను సాంకేతిక ప్రవీణులు పరిశీలించారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ పరిశ్రమ స్థాపన తప్పదనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వెల్లడించారు. అయితే శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఈ పరిశ్రమ విషయం అంత స్పష్టంగా చెప్పలేదు. విద్యుత్పరికరాల ఫ్యాక్టరీని కాకపోయినా, మరొక పరిశ్రమను ఆంధ్ర ప్రదేశ్‌లో కేంద్ర ప్రభుత్వం స్థాపించగలదని శ్రీ లాల్‌బహదూర్ చెప్పారు. అంటే విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ స్థాపన అనుమానంలో పడింది.

భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీకి ఆంధ్ర ప్రభుత్వం రాష్ట్రం ఏర్పడినప్పట్నుంచీ ప్రయత్నిస్తున్నది. విశాఖపట్నంలో ఏర్పాటు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తే, కేంద్ర ప్రభుత్వం ఆ ఫ్యాక్టరీని భోపాల్‌లో ఏర్పాటు చేసింది. తిరిగి ఇప్పుడు హైదరాబాదు సమీపంలో ఏర్పాటుకు ఎక్కువ అవకాశాలున్నవని ఆంధ్ర ప్రభుత్వం సూచింపగా కేంద్ర ప్రభుత్వ సాంకేతిక ప్రవీణులు ఆ అవకాశాలను పరిశీలించారు. వారి నివేదికను కేంద్ర ప్రభుత్వం నిరీక్షిస్తున్నట్లు శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రకటించారు. మరికొన్ని రాష్ట్రాలు కూడా ఈ ఫ్యాక్టరీని కాంక్షిస్తున్నట్లు కేంద్ర పరిశ్రమల మంత్రి వెల్లడించారు. రాష్ట్రాలమధ్య ఏర్పడిన ఈ పోటీలో ఆంధ్ర రాష్ట్రం నెగ్గుతుందనే నమ్మకం పూర్వానుభవాన్నిబట్టి కలగదు. శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి కూడా ఏదో ఒక పరిశ్రమ అన్నారే గాని, స్పష్టంగా ఏ పరిశ్రమో వెల్లడించలేదు. తృతీయపంచవర్ష ప్రణాళికా కాలంలో అన్నందు వల్ల వచ్చే ఆరు సంవత్సరాల్లో ఏదో ఒక సంవత్సరంలో, ఏదో ఒక పరిశ్రమ ఏర్పడవచ్చు అన్న శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి వాగ్దానం ఆంధ్రులో ఎవరినీ తృప్తిపరచ లేదు. కేంద్ర ప్రభుత్వ విధానం ఆంధ్ర ప్రదేశ్‌లో ఎంత అసంతృప్తిని కలిగించిందో పరిశ్రమల మంత్రికి ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరించారు. దక్షిణ వథ రాష్ట్రాల్లో ఒక్క ఆంధ్ర రాష్ట్రానికే న్యాయం జరగడం లేదని నిరూపించడం అంత కష్టం కాదు.

విశాఖపట్నంలోనూ, కొత్తగూడెంలోనూ ఎరువుల ఫ్యాక్టరీల ఏర్పాటు ఖాయమని శ్రీ శాస్త్రి ప్రకటించారు. విశాఖపట్నం ఫ్యాక్టరీ. వ్యష్టి రంగంలో ఏర్పడుతుందని, కొత్తగూడెం ఫ్యాక్టరీ విషయం ఇంకా స్పష్టం కాలేదని అన్నారు. కొత్తగూడెం ఫ్యాక్టరీని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఏర్పాటు చేయడం మంచిది. శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఈ ప్రతిపాదనను సానుభూతితో పరిశీలించ గలరని ఆశిస్తున్నాము.

కాశ్మీర్‌లో క్రొత్తమంత్రుల ప్రమాణ స్వీకారం

మంత్రివర్గ శాఖల పునర్విభజన

జమ్మూ, జనవరి 1

కాశ్మీరు నూతన మంత్రి వర్గ సభ్యులు శ్రీయుతులు గులాం మొహమ్మద్ సాదిక్, ఆర్. డి. ధర్, జి. ఎల్. డోగ్రా, సయ్యద్ మీర్ ఖాసింలు నేడు ప్రమాణ స్వీకారం చేశారు.

సదర్ రియాసత్ యువరాజ్ కరణ సింగ్ ఈ ప్రమాణ స్వీకారాన్ని చేయించారు.

సదర్ రియాసత్ భవనంలో జరిగిన ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులు ఉన్నత ప్రభుత్వాధికారులూ హాజరైనారు.

కొత్త మంత్రి వర్గానికి శాఖలను పునర్విభజిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రకటన ప్రకారం:

ప్రధాన మంత్రి శ్రీ బక్షీగులాం మొహమ్మద్, హోం, సాధారణ పరిపాలన, సైన్యం, పోలీసు లడఖ్ వ్యవహారాలు, సమాచార శాఖలను,

శ్రీ జి ఎమ్ సాదిక్, విద్యా, పరిశోధన ప్రచురణలు, లలితకళా సాంస్కృతిక అకాడమీల శాఖలను, శ్రీ శ్యాంలాల్ సరఫ్, వాణిజ్య పరిశ్రమల శాఖ; శ్రీ జి. ఎల్. డోగ్రా, అరికశాఖ, సయ్యద్‌మీర్ ఖాసిం, నీటిపారుదల విద్యుత్ శాఖ; శ్రీ డి ఎన్. మహాజన్ రెవిన్యూ, పునరావాసం; శ్రీ జి. ఎమ్. రాపూరియా, సరఫరా, రవాణా. శ్రీ పంపోద్దీన్ అభివృద్ధి. సాంఘిక సంక్షేమం, శ్రీ చునీలాల్ కౌత్వాల్, ఆరోగ్యం, శ్రీ అనదుల్లామీర్ ఆహార, వ్యవసాయ శాఖలు; శ్రీ డి. పి. ధర్ ప్రణాళికా శాఖలను నిర్వహిస్తారు.

గుడివాడ పట్టణ స్వతంత్రపార్టీ

గుడివాడ, జనవరి 1

గుడివాడ పట్టణ స్వతంత్ర పార్టీకి శ్రీ నూనపనేని శ్రీరాములుఅధ్యక్షులు, శ్రీ గోపాల కృష్ణమూర్తి కార్యదర్శిగా ఇటీవల ఎన్నికయారు.

వెనుకబడ్డ జాతులవారు ఐక్యంగా కృషి చేయాలి

—:(o):—

శ్రీ పల్లంరాజు ఉద్బోధ

[ఆంధ్రభూమి ప్రతినిధి]
హైదరాబాదు, జనవరి 1

వెనుకబడ్డ జాతులవారు ఆర్థిక స్వాతంత్ర్యసాధనకు ఐక్యంగా కృషి సల్పాలని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పల్లంరాజు నిన్న సూచించారు.

తమను అభినందించడానికి వెనుకబడ్డ జాతుల సంఘం వారు ఏర్పాటు చేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ శ్రీ పల్లంరాజు నైజాం పరిపాలన క్రింద వెనుకబడిన తరగతులవారు పూర్తిగా అణగద్రొక్కబడ్డారనీ, కాంగ్రెసు ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నాయకత్వం క్రింద, జాతిపిత చూపించిన మార్గంలో వారి అభివృద్ధికి తీవ్రంగా కృషి చేస్తున్నదని అన్నారు

గ్రామాలలో పలె హైదరాబాదు వంటి నగరాలలో పురుషులకు అర్జనలో సహకరించడానికి సామాన్య స్త్రీలు ముందుకు రావడం లేదు. కనుక అంబర్ చరఖా వంటి గృహ పరిశ్రమలను విరివిగా అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు.

తమ అధ్యక్షోపన్యాసంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య వెనుకబడ్డ జాతుల వారు కనుక ప్రభుత్వానికి అండగా నిలబడితే ఇతర జాతులతో సమానంగా వారు అభివృద్ధి చెందేట్లు తాను శాయశక్తులా కృషి చేయగలననీ, వెనుకబడ్డ తరగతుల వారికి ఉద్యోగావకాశాలను హెచ్చిస్తూ ఈ మధ్య ప్రభుత్వం ప్రకటించినట్టే కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పళ్ళంరాజుగారు పార్లమెంటరీ. శాసన సభలకు టిక్కెట్లివ్వడంలో ఉదారంగా వ్యవహరించ గలరనీ ఆశించారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ప్రసంగిస్తూ వెనుకబడ్డ జాతుల వారి శ్రేయస్సుకు శ్రీసంజీవయ్యప్రభుత్వం చాలా కృషిచేస్తున్నదనీ, వెనుకబడ్డ జాతులవారు ఎల్లప్పుడూ కాంగ్రెసుకు అండదండగా ఉండాలనీ అభ్యర్థించారు.

విద్యార్థుల ఉపకార వేతనాలు

వికేంద్రీకరణ పథకం

న్యూఢిల్లీ, జనవరి 2

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు తదితర వెనుకబడిన తరగతుల విద్యార్థులకు భారతదేశంలో మెట్రిక్యులేషను అనంతర విద్యకు ఇచ్చే భారతప్రభుత్వం స్కాలరు షిప్పుల పథకాన్ని వికేంద్రీకరించారని, అట్టి విద్యార్థులకు స్కాలరు షిప్పులిచ్చే బాధ్యతను 1959-60 సంవత్సరంనుంచి రాష్ట్రప్రభుత్వాలకూ, కేంద్ర పాలితప్రాంతాలకూ బదిలీ చేశారని కేంద్రవిద్యామంత్రిత్వ శాఖ యివాళ పత్రికావ్యాకటనలో తెలియజేసింది.

ఈ స్కాలరషిప్పులకు దరఖాస్తు ఫారాలను రాష్ట్ర ప్రభుత్వాలకూ లేదా కేంద్రపాలిత ప్రాంతాలకూ వ్రాసి తెప్పించుకోవచ్చును. ఈ స్కాలరషిప్పులకు సంబంధించిన వివరాలన్నింటిని ఆ యా రాష్ట్ర ప్రభుత్వాలకువ్రాసి తెలుసుకోవాలి.

కుట్రలతో సంబంధంలేదు

కాజీపేటలో అరెస్టయిన ఫెర్నాండో ప్రకటన

కొలంబో, జనవరి 1

వరంగల్ వద్ద కాజీపేటలో ముగ్గురు పోలీసు అధికార్లు తనను కలుసుకొని, వరంగల్ స్టేషనుకు తీసుకొని వెళ్ళి, తన సామానంతా సోదాచేసి, మద్రాసుకు పంపారని శ్రీలంక జాతీయుడు శ్రీ యోస్‌లె ఫెర్నాండో ఒక ప్రకటనలో అన్నారు. మద్రాసులో తనను ఆ సాయంకాలమే శ్రీలంకకు వెళ్ళిపొమ్మన్నారనీ, తాలిమన్నాకు చేరగానే, శ్రీ లంకపోలీసులకు తనను అప్పగించారనీ, వారు తనను విచారించి విడుదల చేశారనీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

డిసెంబరు 17 న ఫెర్నాండో భారతదేశానికి వచ్చాడు. మరో ఇద్దరు స్నేహితులు కూడా ఇతనితోపాటు వచ్చారు. తన స్నేహితుని బావగారింట్లో కాజీపేటలో విశ్రాంతి తీసుకొంటున్నారు.

తనెప్పుడూ పాత కుట్రలకుకాని, కొత్తకుట్రలకుకాని సంబంధం కలవాడుకాదనీ, అలాంటి కుట్రలుంటే బయట పెట్టడానికి ప్రయత్నిస్తారని అతనన్నారు.

పత్రికలలో వెలువడిన వార్తలు ఆశ్చర్యాన్ని కల్గించడంవల్ల తనీ ప్రకటన చేయవలసి వచ్చినట్లు ఫెర్నాండో అన్నారు.

నదీజలాల పంపిణీ సమస్య

మైసూరు పబ్లిక్ వర్క్స్ మంత్రి అభిప్రాయం

బెంగుళూరు, జనవరి 1

అంతర్రాష్ట్ర నదీజలాల పంపిణీ, వినియోగం విషయంలో విశాలదృష్టితోను, న్యాయ నమ్మతంగాను వ్యవహరించాలని మైసూరు పబ్లిక్‌వర్క్స్ మంత్రిశ్రీ చెన్నబసవ్వ26వ ఇంజనీర్ల సంస్థ మహాసభను ప్రారంభిస్తూ అన్నారు.

ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలమధ్య యీ విషయమై కొనసాగుతున్న వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం ఉన్నత స్థాయి సాంకేతిక నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేయదలచినట్లు వెలువడిన వార్తలపట్ల వారు హర్షాన్ని వెలిబుచ్చారు.

నెహ్రూతో డన్‌కన్‌శాండీస్ సంభాషణలు

న్యూఢిల్లీ, డిసెంబరు 31

బ్రిటిష్ కామన్‌వెల్తు కార్యదర్శి శ్రీ డన్‌కన్ శాండీస్, నిన్న సాయంకాలం ప్రధాన మంత్రి నెహ్రూను కలుసుకొని ఉభయ దేశాల సమస్యలపైచర్చలుజరిపారు.

నెహ్రూతోకలసి మధ్యాహ్న భోజనం కూడా చేశారు.

ఉపగ్రహసాధనాల ద్వారా టెలిఫోనులు

అమెరికా కొత్తపథకం

వాషింగ్‌టన్, డిసెంబరు 8

"ఉపగ్రహ సాధనాల" ద్వారా ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు టెలిఫోన్, టెలిగ్రాం, టెలివిజన్ ఫొటోలు తీసే నదుపాయాలను సత్వరమే ఏర్పాటు చేయుటకు అనువైన విధానాన్ని అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నిన్న ప్రకటించారు.

ఆ పథక నిర్వహణలో ప్రభుత్వేతర సంస్థలను ప్రోత్సహించాలని కూడా ఆయన అన్నారు. కాని ఆ పథక నిర్వహణకయే ఖర్చులను ప్రభుత్వమే భరించాలనే ఒప్పందం ఒకటున్నది. దానికి సంబంధించిన వివరాలపై యింకా సంప్రతింపులు సాగుతునే వున్నవి.

'డాక్టర్ జివాగో'

శ్రీ చంద్ర శేఖరన్ ప్రసంగం

సికింద్రాబాద్, జనవరి 1

సికిందరాబాద్ సాహిత్య అకాడమీ ఆధ్వర్యాన గత 24 వ తేదీ సాయంకాలం సికిందరాబాద్ ఆర్ట్స్ కళాశాల భవనంలో ఏర్పాటైన సాహిత్య సభలో ప్రసంగిస్తూ, శ్రీ కె. ఆర్. చంద్రశేఖరన్, యం. ఏ. (ఆక్స్‌ఫర్డ్) యం. విట్ నోబెల్ బహుమతి పొందిన బోరిస్ పాస్టర్‌నాక్ నవల "డాక్టర్ జివాగో" విశిష్టతను, కళాకళాలన్ని గురించి ప్రసంగించారు హైదరాబాద్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ మాజీ సభ్యుడు శ్రీ తణికెళ్ళ వీరభద్రుడు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ చంద్రశేఖరన్‌ను సభకు పరిచయంచేస్తూ, ఉస్మానియా విశ్వకళా పరిషత్తు ఆంధ్రశాఖలో నమర్థులైన అధ్యాపకులుగా ఆయన పేరుపొందారనిఅధకులున్నారు "డాక్టర్ జివాగో" నవల నోబెల్ బహుమానాన్ని పొందడానికి ఏ విధంగా అర్హమైందో వివరించవలసిందని అధ్యక్షులుఆయన్ను కోరారు.

శ్రీ చంద్రశేఖరన్ తమప్రసంగం మొదట్లో ఎన్నో మెలికలతో కూడిన కథను సరళంగా వివరించారు ఈ శతాబ్దపు మొదటి పాతిక సంవత్సరాలలో రష్యాలో, జరిగిన వివవాత్మక పరిణామాలను జిజ్ఞాసు వైన కళాకారుని దృష్టి తో పరిశీలించి బోరిస్ పాస్టర్‌నాక్ ఈ నవల సృష్టించాడని ఆయన అన్నారు. ఈ తెగకు చెందిన నవల లన్నిటిలో వలెనే దీనిలోకూడా సాంఘిక రాజకీయ రంగాలలో కలిగిన మార్పులన్నీ కొన్ని పాత్రలు జీవిత యాత్రలో పొందే అనుభూతులలో ప్రతిఫలించాయి కథానాయకుడు జివాగోతల్లి అంత్యక్రియలతో 1901 వ సంవత్సరంలో ప్రారంభమౌతుంది అప్పటికి యూరీ జివాగో పదియేళ్ళ బిల్లవాడు. ముప్పై ఎనిమిదవ ఏట జివాగో మరణించడంతో నవల ముగుస్తుంది. ఈ నడిమి ఇరవై ఎనిమిది ఏళ్ళలో దేశంలో కలిగిన మహత్తర పరిణామాలు నాయకుని జీవితంపై ఎలాంటి ప్రభావాలను ప్రసరింపజేసింది రచయిత ఆ నవలలో వర్ణించాడు.

ముగ్గురు వ్యక్తులవల్ల జివాగో జీవితంలో అనేక మార్పులు వచ్చాయి. కథానాయిక అందులో ఒకరు యువతి లారా 19 వ శతాబ్దంలో దౌర్జన్యాలపాలైన రష్యన్ స్త్రీలకు అమే ప్రతినిధ్యం వహిస్తుంది. రెండవ ఈమె ఆ నవల కథానాయిక వ్యక్తి అమె భర్త పాపా యాంటిపోవ్, తయన స్త్రీల పట్ల జరిగుతున్న అత్యాచారాలను అరికట్టడానికి నడుంకట్టిన సంఘసంస్కర్త. మూడవ వ్యక్తి కొమరొవుస్కీ ఇతను పరమనీచుడు. విప్లవానికి కారణమైన అన్యాయం, దౌర్జన్యాలకు అతను కూడకల్పిన లారా కన్యగా ఉన్నప్పుడు లారాను కొమరొవుస్కీ బలాత్కారిస్తాడు ఇది తెలిసికూడా పాపా ఆమెను కోరి పెళ్లి చేసుకుంటాడు బతే ఆ వివాహం అనురాగ జనితం కాదు. పాపా సంస్కరణాభిలాషకు చిహ్నం. పరిస్థితుల ప్రభావం వల్ల కొంత కాలంలో వారు విడిపోతారు తర్వాత ఆమెకు జివాగో మైత్రి ఏర్పడి. నిర్మలమైన ప్రేమను చవిచూస్తుంది. కాని దురదృష్టవశాత్తి ఆమె జివాగోకు దూరమై తిరిగే కొమరవుస్కీ చేతులలో చిక్కుకుంటుంది.

ఒకతరం ప్రజలు తమ జీవితంలో అనుభవించిన దౌర్భాగ్యస్థితి ఈ నవలలో చిత్రించాడు రచయిత ఇది డాక్టర్ జివాగో జీవితంలో సృష్టంగా కనిపిస్తుంది. అతను ఉన్నతవర్గానికి చెందిన కుటుంబంలో జన్మించి బాల్యం లోనే తల్లి దండ్రులను కోల్పోయాడు, వైద్య శాస్త్రం అభ్యసించాడు. దేశంలోని రాజకీయ విప్లవంలో చిక్కుకుని, తన నన్నిహితులందరికీ దూరమై, చివరకు నికృష్ట స్థితిలో మరణిస్తాడు.

కథానాయిక లారా అతిబలహీనురాలు. పరిస్థితుల ప్రభావానికి పూర్తిగా లొంగి పోతుంది. విప్లవం తరువాత వేల కొలది ప్రజలవలె తానుకూడా ఏ అగమ్య స్థలానికో నిష్క్రమిస్తుంది. నవనమాజనిర్మాణమనే మహత్తర లక్ష్యాన్ని సాధించడం కోసం పాపాయంటి పాప్ తన ఇంటినీ, ఇల్లాలినీ విడిచిపెట్టి కోరి కష్టాల పాలవుతాడు. కాని ఎవరి కోసం అతడీ త్యాగం చేశాడో, అవ్యక్తులే చివరి కతనిని హింసపెడితే, ఆత్మహత్య చేసుకులటాడు.

పాత్రపోషణంలో, పత్రికావంతమైన వర్ణనలలో, కళాత్మకమైన సంకేతాలను సృష్టించడంలో ఈ నవల సాహిత్యంలో చాలా విశిష్ట స్థానాన్ని ఆక్రమిస్తుందని శ్రీ చంద్రశేఖరన్ అన్నారు. ప్రణయ చిత్రణంలో దీనికి సాటి వచ్చే రచనలు సాహిత్యంలో చాలాఅరుదుగా ఉంటాయనీ బతే ఈ నవల యొక్క ముఖ్య ఉద్దేశం రష్యన్ విప్లవానికి తాత్త్వక కళాత్మిక దృష్ట్యా వాఖ్యానించడమే నని ఆయన అన్నారు.

విప్లవంవల్ల ఉద్భవించిన భయంకర పరిణామాలను పాస్టర్‌నాక్ స్పష్టంగా చిత్రించారు. అందువల్ల నిత్యావశ్యకమైన వస్తువులకు తీవ్రమైన కొరత ఏర్పడడం, నైతిక నిష్ఠ పూర్తిగా సడలి పోవడం, కుటుంబంలోని వ్యక్తుల నన్నిహిత సంబంధాలు తెగిపోవడం, "విముక్త" క్రామికులు బుద్ధిహీనంగా, క్రూరంగా ప్రవర్తించడం, మనుష్యులు మానవత్వం కోల్పోయి తోడేళ్ళ వలె ప్రవర్తించడం మొదలైన విషయాలకు రచయిత ఈ నవలలో రూపకల్పన చేశారు. బతే పాస్టర్‌నాక్ విప్లవాన్ని నవలలో ఎక్కడా ఖండించలేదు. ముందుతరం ప్రజల సౌభాగ్యానికి ఈ తరం ప్రజలు తమ సర్వస్వాన్ని కోల్పోయి భ్రష్టులు కావడం తప్పనిసరి అని అతని అభిప్రాయమైనట్లు తోస్తోంది.ఎంతటి ఉన్నతాశయాలతో ప్రారంభమైన ఉద్యమమై క్రిమాయలో కొంతకలుషితం కాకతప్పదని కూడా అతడుసూచించాడు. మానవుని వ్యక్తిత్వానికి క్రిస్తు చూపిన ప్రాముఖ్యం ఆయన మానవ సమాజ వికాసానికి చేసిన మహత్తరమైన సేవఅని పాస్టర్‌నాక్ విశ్వాసం రష్యాలో కొంతకాలంగా ప్రాముఖ్యాన్ని కోల్పోయిన మానవ వ్యక్తిత్వం రెండవ ప్రపంచ యుద్ధం ముగిసి నప్పటి నుంచీ క్రమంగా తిరిగి తల యెత్తుతున్నది.

కళాఖండంగాను, ఈ శతాబ్దంలో వెలువడిన అత్యుత్తమ కాల్పనిక రచనలలో "డాక్టర్ జివాగో నిశ్చయంగా పరిగణింప దగినదేనని, నోబెల్ బహుమానం పొందిన గ్రంథాల స్థాయిలో ఇది కూడా ఉండదగుదంలో ఎలాంటి సందేహం లేదని శ్రీ చంద్రశేఖరన్ ప్రకటించారు.

శ్రీ పి. జి. లాలీ పందన సమర్పణతో సభ ముగిసింది.

బుగాండా స్వాతంత్ర్య ప్రకటన

కంపాలా, జనవరి 1

బుగాండా పార్లమెంటు (లుకికో) నిన్న బుగాండాను స్వతంత్ర దేశంగా ప్రకటించింది.

లుకికోలోని 70 మంది సభ్యులు ఉగాండా నుంచీ విడిపోవాలని ఓటు చేశారు 8 మంది మాత్రం దీనికి వ్యతిరేకంగా ఓటు చేశారు. ఇద్దరు హాజరుకాలేదు.

ఉగాండా నుంచి విడిపోవాలనీ, బ్రిటిష్ ప్రభుత్వంతో ఉన్న ఒప్పందాన్ని తెగతెంపులు చేసుకోవాలని తీర్మానించగానే సభలోని వారంతా హర్షధ్వానాలు చేశారు. గ్యాలరీలలో ఉన్న ప్రేక్షకులు ఆనందంతో నృత్యంచేశారు.

హాంకాంగ్, జనవరి 1

లావోస్ రాజధానిలో పరిస్థితి పూర్తిగా ప్రశాంతంగా వుందని, నిన్న యింటి యానేనుండి యిచ్చటికి వచ్చిన ప్రయాణీకులు తెలియజేశారు.

పశ్చిమ గోదావరిలో రెండవ పంట నీటి సరఫరా

—:(o):—

ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోకపోతే ప్రజాందోళన తప్పదని శ్రీ తిమ్మారెడ్డి ప్రకటన

హైదరాబాదు, జనవరి 1

పశ్చిమగోదావరి జిల్లాలో రెండవ పంటకు నీరు ఇచ్చే విషయం గత కొంతకాలంగా అవినీతికి, అక్రమానికి, వివిధ స్థాయిలలో ఆశ్రిత పక్షపాతానికి అలవాలమైందని శ్రీ పి. తిమ్మారెడ్డి పేరొక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

"లభ్యమయ్యే నీటిపారుదల అవకాశాలను అనుసరించి, ఆయకట్టును దృష్టిలో పెట్టుకొని సర్వసాధారణంగా రెండవ పంటకు నీరు వదిలే ఏర్పాటు ఒక పద్ధతి ప్రకారం జరగాలి. కాని రాజకీయ కారణాలతోనేం అధికార్ల పలుకుబడులు అయితేనేం. ఎప్పటికప్పుడు కొత్త ఆయకట్లకు నీరు రావాలని పైరవీలు జరగడం, రైతుల డబ్బుతో స్థానిక నాయకులు అదే పనిగా హైదరాబాదుకూ,పశ్చిమ గోదావరికీ రాకపోకలు జరపడం జరుగుతోంది.

ఈ పరిస్థితిని శాశ్వతంగా పరిష్కరించడానికి 1959 లో చీఫ్ ఇంజనీరు శ్రీ వెంకటకృష్ణ అయ్యర్, రెవిన్యూ సభ్యుడు శ్రీ ఎం.టి. రాజులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి నీటి కేటాయింపుకు సమగ్ర ప్రాతిపదికను సిద్ధం చేయడం తదనుగుణంగా ఆగస్టు 6, 1959 తేదీ ప్రభుత్వ ఉత్తరవు ప్రచురితం కావడం జరిగింది.

"అయితే అంతటితో ఆగితే బాగానే ఉండేది కాని 29, అక్టోబరు, 1959 కొన్ని భూములను ఈ కేటాయింపుల నుండి మినహాయిస్తూ మరో ఉత్తరువు రావటం వల్ల యథాస్థితికి మళ్ళీ నాంది జరిగింది.

"ప్రభుత్వం ఈ పరిస్థితిని తొలగించడానికి వెంటనే పూనుకొని తగు చర్యలు తీసుకోకపోతే ప్రజాందోళన తప్పదని శ్రీ తిమ్మారెడ్డి తమ ప్రకటనలో హెచ్చరించారు.

వెస్ట్ ఇండీస్ 2 వికెట్లకు 108 పరుగులు

వర్షంవల్ల ఆటకు అంతరాయం

మెల్‌బోర్న్, డిసెంబరు 31

ఇక్కడ జరుగుతున్న వెస్టిండీస్ టెస్ట్ పోటీలో రెండవ రోజునాటి, ఆట పూర్తి అయేనరికి మొదటి ఇన్నింగ్స్‌లో వెస్ట్ ఇండీస్ 2 వికెట్లు నష్టానికి 108 పరుగులు సాధించింది.

వర్షంవల్ల నీటి మధ్యాహ్న విరామ సమయా నంతరం కొద్ది సేపటికే ఆట ఆగిపోయింది.

అంతకు ముందు ఆస్ట్రేలియా జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 84 పరుగులు సాధించింది.

పాఠశాలల నిర్వహణలో ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం

కాన్పూరు, జనవరి 1

అఖిల భారత విద్యా మహాసభ 35వ మహాసభ నిన్న ఇక్కడప్రారంభమయింది.

పాఠశాలల నిర్వహణలో ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం ఉండాలనీ, రాష్ట్ర స్థాయిలో కూడా ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం ఉండాలనీ తీర్మానించారు.

ఉపాధ్యాయుల వేతనాలు, కడువు బత్తెం విషయంలో నిర్వహణాధికార్లు తప్పుడు లెక్కలు చూపకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయుల సంఘాలను ప్రభుత్వం గుర్తించాలన్నారు.

వ్యాపార దృష్టితో పాఠశాలలను నడపటాన్ని విరమించాలి.

జనవాణి

యకరాకు బస్తాగూడ మిగలని సహకార సేద్యం

ఆర్యా,

కైకలూరు తాలూకా భుజబల పట్నం సహకార వ్యవసాయ సంఘం క్రింద 1161-79 సెంట్లు య. వుండగా అందులో య. 948 0 లు మాత్రం రెండవ పంటకు సాగు చేయబడిందనీ, 6,920 బస్తాలు పండిందనీ, రూ. 1,15,000 లు సెంట్రలు బ్యాంకుఅప్పు యిచ్చిందనీ ప్రభుత్వం తన అర్ధవాటా క్రింద రూ. 9,140 00 యిచ్చిందనీ, ఉత్పత్తిఅయిన ధాన్యం కిమ్మతు రూ. 1,50,000 లు అనీ శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ పి. రాజగోపాలు నాయుడుగారి ప్రశ్నకు సమాధానంచెప్పినారు (ది 8-12-60 ఆంధ్రపత్రిక) సంఘం ఖర్చు పెట్టిన తన అర్ధవాటా రూ. 9140-00 లు కలిపి మొత్తం రూ. 1,38,280 లు ఖర్చయినట్లుతెలియుచున్నది. ఇందువల్ల ఎకరా 1 కి రూ. 140-0 లు నుమారు ఖర్చయినట్లు తేలుతున్నది. ఎకరా 1 కి 7 బస్తాలు ధాన్యంలో ఖర్చులుపోను మిగిలినది 1 బస్తా కంటె యెక్కువ కనబడదు. సంఘం శిస్తు కట్టినచో మిగిలేదేముంటుంది? శిస్తు తరం తెలియనందున మిగిలేది యెంతో తెలియదు. సహకార వ్యవసాయం యెంత నష్టదాయకమో ప్రజలకు విశద మగుచున్నది. ఇది ఒక్క దాళ్వా పంటకు సంబంధించిన ప్రకటన మాత్రమే. ఈ సంఘం ఎప్పుడు స్థాపించబడినదీ, యెన్ని పంటలు వచ్చిందీ, యెన్ని లక్షలు ఖర్చయిందీ యెంత ధాన్యంవచ్చిందీ మొదలగు వివరాలు తెలిపి యుండినచో ప్రజలు ఆశ్చర్యపడగలరు. సహకార వ్యవసాయం బలవంతముగా అమలు జరిపినచో ఎన్ని సంఘములకు పై రీతిగా పెట్టుబడి పెట్టగలదో అది యెంతనష్టదాయకముగా పరిణమించ గలదో కొంచెం ఆలోచిస్తే తెలుస్తుంది అంతే కాదు. ప్రభుత్వం ఈ విధానం అమలు చేయాలనే మంకు పట్టు పట్టినచటం వల్ల ప్రజాభిమానమున కెలా దూరమగుచున్నది తెలియగలదు. ఇంకనైననూ ప్రభుత్వము [illegible] గమనించి 'సహకార వ్యవసాయము' విరమించుకొనగలదని ఆశిస్తున్నాను. పై విధముగా ఖర్చు పెట్టదలచిన డబ్బులో కొంతైనా రైతులకు వ్యక్తిగతంగా స్వల్ప వడ్డీ ఋణాలు, వ్యవసాయ పరికరములు, ఎరువుల సరఫరా రూపంలో సహాయం చేసే యెడల ఉత్పత్తి యెన్నోరెట్లు పెరుగ గలదు.

గుడివాడ

కొప్పరపువినబాలకోటయ్య

* * *

దేవదాయ భూములు అర్చకుల అగచాట్లు

ఆర్యా,

ఆంధ్ర దేశములో అపరిష్కృతంగానున్న దేవాదాయ భూముల విభజనకు'(అర్చకులు-ట్రస్టీలమధ్య) 1955 లో అప్పటి ఆంధ్ర ప్రభుత్వం ఆదాయాన్ని బట్టి విభజన కార్యక్రమం సుళువుగా, తగాదాలు లేకుండా జరుగుటకు వీలుగా ఒక ఉత్తర్వు జారీచేసి, 1956 నుండి అమలు జరుపుతున్నది.

ఈ విభజన కార్యక్రమంలో భూముల ఆదాయాన్ని అంచనా వేయడంలో అనుసరించబడుతున్న విధానం అర్చకులకు నష్టదాయకంగా నున్నది. భ



స్వేచ్ఛా ప్రపంచ పరిరక్షణకు గస్తీ తిరుగుతున్న అణుచోదిత పోలారిస్ సబ్‌మెరైన్ జార్జి వాషింగ్‌టన్. దీనికి 16 పోలారిస్ క్షిపణులు అమర్చాయి ద్వితీయ ప్రపంచ యుద్ధంలో ప్రయోగించిన మొత్తం బాంబులన్నింటి కంటే ఎక్కువ విధ్వంసనాశక్తి దీనికున్నది 1965 నాటికి ఇలాంటి సబ్‌మైరైన్లు 45ను అమెరికా తయారుచేయ తలపెట్టింది.



క్షిపణుల మర్చిన మొట్టమొదటి కొత్తరకం అణుచోదిత సబ్‌మెరైన్. ఇరవైఐదువుగల సబ్‌మెరైన్ అమెరికాలో ఇంతవరకు ఉత్పత్తి కాలేదు 'ఎతాన్ అల్లెన్' అనే ఈ సబ్‌మెరైన్‌కు 1700 మైళ్ళ దూరంలోని లక్ష్యాన్ని ప్రేల్చగల క్షిపణి అమర్చారు.

సంప్రదాయ బద్ధమైన కావ్యాలకు దేశంలో కలకాలం మనుగడ

:(o):

పొన్నూరులో జరిగిన అభినవ జయదేవుని ద్వితీయ వర్ధంతి సభలో సాహితీవేత్తల ప్రసంగాలు

పొన్నూరు, జనవరి 1

"కవిత్వం ఎప్పుడూ నవ్యమే. ప్రాచీన అర్వాచీన భేదాలు కవులకే గాని కవిత్వానికి లేదు. కవిత్వానికి కూడ ఈ భావాన్ని ఆపాదించడం పారస్వతజాడ్యమని చెప్పాలి కవిత్వమునసంస్కృతసదభూయిష్ఠమా లేక జానుతెనుగు పదలలితమా అన్నది మీ మాంస కాదు నన్నయ్య సంస్కృతంలో వ్రాసినా, తిక్కన్న అచ్చ తెనుగులో వ్రాసినా అది ప్రశ్న కాదు భావానుకూలముగా, ధార్మిక తత్వముతో, సాగిన రచనలు అవి. వాటిపై అలాంటి అభాండాలు వేయడం ఆ కవులను భూనీచేసినట్లే అవుతుంది" అని గత 28 వ తేదీ ఇక్కడ జరిగిన "అభినవజయదేవ" "శ్రీ చల్లా పిచ్చయ్యశాస్త్రి ద్వితీయ వర్ధంతి సభలో ప్రసంగిస్తూ మహోపాధ్యాయ శ్రీ జమ్మలమడక మాధవ రామశర్మ అన్నారు.

స్థానిక కన్యకాపరమేశ్వరి నత్రంలో యీ సభ జరిగింది. బ్రహ్మశ్రీ ముళ్ళపూడి సుబ్రహ్మణ్యశాస్త్రి వేద ప్రవచనంతో సభ ప్రారంభమైంది సభకు పండిత ధర్మాల సుబ్బరాయ శాస్త్రి అధ్యక్షత వహించారు

తమ ప్రారంభోపన్యాసంలో అధ్యక్షులు శ్రీ ధర్మాల సుబ్బారాయశాస్త్రి గారిలా అన్నారు: "పిచ్చయ్యశాస్త్రి గారు సారస్వత మహారణ్యములో ఎంతో శ్రమించి, సాటికవులమన్నవలకు పాత్రులై, అవిచ్ఛిన్నంగా గ్రంథ రచన సాగించారు. వీరు కవులేగాక గాయకులుకూడ. అందుకే ఆయన జయదేవుని అష్టపదులను తాళలయ బద్ధంగా తెనుగున కనువదించి, స్వయంగా గానంచేసి, అభినవజయదేవులైనారు. నియమ బద్ధజీవులై నరుకులకు ఆదరపాత్రులై, ఋషివలె జీవయాత్ర సాగించారు నా ఉపాధ్యాయ వృత్తిలో "ఋత్వక్యః" అన్న సూత్రపాఠంలో నాకు ఆయన నిత్యము గోచరిస్తుంటారు. ఆయన దక్షిణ నాయకునివలె వైదికవృత్తిని, ఉపాధ్యాయ వృత్తిని, కవితా వృత్తిని కూడా స్వీకరించి చరితార్థులైనారు. ఆయనను స్మరించే ఈసభకు నన్ను అధ్యక్షున్నిగా వరించడం నా సుకృతంగాభావిస్తున్నాను" అన్నారు.

శ్రీజమ్మలమడక ప్రసంగం

పిమ్మట "సాహిత్యదర్శనాచార్య" శ్రీ జమ్మలమడక మాధవ రామశర్మగారు తమ ప్రసంగంలో యింకా యిలాఅన్నారు: "వ్యక్తులకు బిరుదులెన్నో ఉంటాయి నాకు బిరుదులంటే అశలేదు. లేవని నిరాశ లేదు. సంగీత మంటే నాకు అభిరుచి తక్కువ సంగీత నాటక అకాడమీలోనేనుసభ్యుడనుకాను సాహిత్య అకాడమిలో సభ్యుడనైనా ఆక్కడ చేసిందిలేదు బహుశః ఉండదేమో కూడ. సంగీత, సాహిత్యములకు మేళనము అరుదు. అలాగే శిల్పమునకు, చిత్రకళకు లాస్యనాట్యములు కూడా, నాట్యమంటే విభావానుభావ పాత్విక, అంగిక సమ్మేళనమే అందుకే సాహిత్యపరులకు సంగీతం అబ్బితే అదిరాణిస్తుంది. శ్రీ పిచ్చయ శాస్త్రిగారు సంగీత సాహిత్యనిధులు కనుక రాణించారేమో అనుకొంటున్నాను. సర్వసామగ్రీన ముల్లసితమైన సాహిత్యమే రాణిస్తుంది దేశంలో తద్విన్నత్వం గోచరిస్తున్నందువలన దేశం నాశనమగుతున్నది. అయితే అలాంటి సాహిత్యం "మంగలంలోని పేలాలు"వలె శాశ్వాలికంగా రుచిగా ఉండవచ్చును. అలాంటి సాహిత్య సృష్టి నేడు జరుగుచున్నది."

"సాహిత్యం సాహిత్యంగానే ఉండాలి అందులోరాజకీయముండూ మారుతం మిశితం కాకూడదు ప్రచార సాధ్యం కారాదు ఏ శాస్త్రవాదులకు దాస్యం చేయరాదు. అయితే ఆపద్ధతి లోకంలో కనుపించదు. కాళిదాసు రఘువంశరాశాడు 20 మంది రాజుల చరిత్రగల కావ్యానికి రఘుమహారాజు పేరు ఎందుకు పెట్టాలి అంటే సర్వశ్రేష్ఠుడు కనుక ఆయన పేరువచ్చింది అవంశంలో శ్రీరాముడు తాదృశుడు కనుక రాఘవ నామం ఆయనకే వచ్చింది. కావ్య పరమార్థాన్ని గ్రహించుటకు జిజ్ఞాస కావాలి. మనం కవులను పూజించేకంటే వారి కావ్యాలను అర్థం చేసుకోవడం కోసం ప్రయత్నించాలి. అలాంటి ఉద్యమం ముఖ్యంగా కావాలి. కావ్య రచనకు ప్రతిభా వ్యుత్పత్తులు యెంత అవసరమో, కావ్యతత్వ జిజ్ఞాసకు కూడ అంతఅవసరము. భావుకులులేని కారణంలో పారస్వతం అధః పతనం కారాదు".

"నాట్యశాస్త్రం - సహారసాదృతే కించిత్.రసాత్మకం కావ్యం అన్నారు. పారస్వతం అన్యధూళి ధూసరితం కారాదు రసాద్భుత మనస్కుడైన కవికి వేరొక ఊహ జనించరాదు కావ్యము రసమయ సన్నివేశదము కావాలి. మనం రసికులము. సహృదయులము భావుకులము కూడ కావాలి అందరూ కవులు కానట్లు అందరూ భావుకులు కాలేరు. పాశ్చాత్యులు వారిరీతి మానవత్వమునకు సన్నిహితం అంటారు. కాని మన కవిత్వముతద్విన్నముగా ఉంటుంది. కావ్యాలకు దేశ, కాల, వ్యక్తినిబంధనలుండరాదు. అసంపూర్తి గ్రంథ పఠనంతో విమర్శలకు దిగడం భావుకత లోపమనాలి నేటి విశ్వవిద్యాలయాల వ్యవస్థిక కూడ తదనుగుణంగానేఉన్నది. వ్యతిభ వచ్చింది అంటారు. వ్యతిభ అంటే ఏమిటి? కేవల వ్యతిభ అవస్మారము వంటిది. కవి, సమాజ చక్రంలో నిబద్ధితుడై, సమాజ శ్రేయస్సుకు, సమాజానుగుణంగా. ధర్మబద్ధంగా కావ్యం వ్రాయాలి అప్పుడే కావ్యం రాణిస్తుంది. వ్యుత్పత్తి గంధరహితమైన కావ్యములు నేడు తయారగుచున్నవి. వాటిని ఆధారం చేసుకొని వ్యక్తిపూజ ప్రారంభమైనది. ఈ జాడ్యం మనకు ఇంగ్లాండునుండి దిగుమతి అయినది. మన ప్రాంతంలోకూడ యిది వ్యాపించింది".

జయదేవునిఅష్టపదులు ప్రాంతీయ భేదంలో పలుకబడుతాయి. గీత గోవిందంలో శ్రమించి, స్వయంగా గాయకుడు కూడ కావడము వలన శ్రీ పిచ్చయ్య శాస్త్రి ఆ అష్టపదులను తెనుగులోనికి మలుచు కొన్నారు. శ్రావ్యంగా గానం చేశారు అంతేకాక ఆయన స్వయ కవిత్వమును స్వయం భావుకుడై, తానే ఆనందించుచుండేవాడు అంతేకాని, ఏడిచి తద్దినం పట్టించుకొన్నట్లు ఆయన వ్యక్తి పూజకు దిగలేదు శ్రీ శాస్త్రిగారు జయదేవ గీత కంఠ మాధుర్యమును మననం చేసుకొని, ఆరోహణ, అవరోహణక్రమంతో తాళలయబద్ధంగా, అష్టపదులనురచించి, గానంచేసుకొని, ఆనందించారు. కాబట్టి సాహిత్యానికి కాలభేదము లేదు ప్రతిభావ్యుత్పత్తులు కలవారి రచన నిత్యనూతనమే సహృదయులున్నంత కాలం అవి బ్రదుకుతాయి కేవల ప్రచారంతో కావ్యాలు బ్రదుకజాలవు పారస్వత ప్రతిష్ఠకు అవసరమైనంత సహృదయత ఉన్నంత కాలం కావ్యాలు బ్రదుకుతాయి"

శ్రీ తుమ్మలవారి ప్రసంగం

శ్రీ తుమ్మల సీతారామమూర్తిగారు తమ ఉపన్యాసంలో యిలాఅన్నారు "1918 లో నేను చందోలులో శ్రీతాడేపల్లి వెంకటప్పయ్య శాస్త్రి గారింట భాత్రుడుగా నున్నప్పుడు "అపురి బాయకుండు మకరాంకశాంక" అన్న అల్లసాని పెద్దనగారి ప్రవరుడులాంటి సద్బ్రాహ్మణుడు సాక్షాత్కరించాడు అయనే శ్రీ చల్లా పిచ్చయ్య శాస్త్రి గారని విన్నతర్వాత లోగడ ఆయన పద్యాలు విన్నవేను "పద్యాల కంటె ఈయనే అందంగా ఉన్నాడు" అనుకొన్నాను నాటిపరియం మా యిద్దరి మధ్య గాఢ స్నేహంగా మారి తుదివరకు నిలిచి ఉన్నది. శాస్త్రి గారు శతాధిక గ్రంథకర్తలై, సాహిత్య రంగంలో, అజరామరణములైన నత్కావ్య సృష్టిచేశారు వారి దివ్య నామ స్మరణకే ఈ సమావేశం యేర్పాటు చేయబడింది"

సంప్రదాయ బద్ధమైన సాహిత్యమే దేశంలో కలకాలం నిలుస్తుంది తద్వ్యతిరిక్తమైన సాహిత్యం బ్రదుకజాలదు. ప్రాంతీయ భేదంతో సంప్రదాయం భిన్నభిన్నముగా ఉంటుంది ఉదాహరణకు మనం శ్రీ లను 'నుకేశి, నీలవేణి అనివర్ణిస్తాము ఆంగ్లేయులు ,'పింగకేశి' అని వర్ణిస్తారు మన కవులు మన శ్రీలలు 'పింగకేశి' అని వర్ణిస్తే-మనం సహించగలమా? మనకు ఇహ-పరములున్నా, స్వర్గ నరకాలు ఉన్నాయి భాషా సంప్రదాయాలు ఉన్నాయి జాతికి నీతులు చెప్పడమే కవిత్వం కాదు: సంప్రదాయం కూడా కావాలి ఇలాంటి కావూ, కవి బ్రదికి ఉంటాడు ఇప్పుడు కవిత్వం మారి పోయింది. నియమాలు అక్కరలేదంటున్నారు. ఈ విధానాన్ని అవలంబించేవారు యెక్కువ అయినారు అయితే ఎక్కువ మంది ఆచరిస్తున్నారు. కనుక అది మంచిది అంటామా. ఎక్కువ మంది ఆచరించేఅధర్మం ధర్మంకాదు సత్యము ఎప్పుడూ సత్యమే జాతికి మతమునకు, దేశానికి, భార్యా భర్తలకు, మాతా పుత్రులకు, అన్నా చెల్లెళ్ళకు అలాగే కవిత్వానికి గూడ ఒక సంప్రదాయం ఉంటుంది. తదనుగుణంగా నడిచిందే కవిత్వం. ప్రచారంతో తాత్కాలికంగా బయటకు వచ్చే కవిత్వం, అట్టే కాలం నిలువదు అది నశించి తీరుతుంది. వ్యవహార భాషలో కావ్యాలు ఎందుకు వ్రాయకూడ దంటారు? వ్రాయవచ్చు కాని, ఆ భాషకు సంప్రదాయంలేదు, పైగా పరిణత శీలం కలది కూడ కాబట్టి భావితరం వారికి వ్యవహార భాషా కవిత్వం అర్థంకాదు. సంప్రదాయ బద్ధమైన కవిత్వమునకు ఈ బాధ లేదు. అది అందరకూ తెలుస్తుంది. దానికెన్నో లక్షణ గ్రంథాలు, వ్యాకరణాలు ఉన్నాయి. కాబట్టి కావ్య సృష్టి సంప్రదాయ భాషలోనే జరగాలి. వ్యావహారిక భాషా కావ్య జీవితము "మీపాలమీద తేనె లాంటిది. నేడు విభక్తి జ్ఞాన శూన్యులు వ్యాకరణగ్రంథ మూఢులు కావ్య రచనకు పూనుకొనుటే కాక, ముద్రణ చేస్తున్నారు ఇది చాల తొందరపాటు."

"శ్రీ శాస్త్రిగారు సంప్రదాయ బద్ధంగా సత్కావ్యరచనసాగించారు. మార్కెటులో గిరాకి లేని గ్రంథాలే ఉత్తమ గ్రంథాలు పాలుకు 10 మారులు ప్రింటు చేయబడే పుస్తకాలు వెత్తవుస్త కాలే. వినోబాజీ కూడ ఈ మధ్య కవుల కిచ్చిన సందేశంలో యిలా అన్నారు. "సంఘమునకు, జాతికి, తదభివృద్ధికి, తదభిరుచులకు దోహదకారి అయినదే కవిత్వంగా ఉండాలి" మన దేశంలో తరతరాలుగా శాస్త్రి గౌరవ స్థానంలో ఉన్నది, అందుకనే శ్రీకి 'వెలది' అనే పేరున్నది అందుకే కావ్యాన్ని కాంతాసమ్మిత మన్నారు కనుక కవికి యథార్థ దృష్టి, సత్యనిరత ఉండాలి. ధర్మనిష్ఠ, సత్యనిరతి కలవాని కావ్యం కలకాలం నిలుస్తుంది. శ్రీ శాస్త్రి గారు ఆకోవకు చెందినవారు. వారికావ్యాలు నేటికి-రేపటికి కూడ నవనవములే. అట్టి ఉత్తమ కావ్య సృష్టికర్తయైన శ్రీ శాస్త్రివర్యులకు, సత్కీర్తుడుగా నేడు శ్రద్ధాంజలి అర్పిస్తున్నారు.

తరువాత శ్రీ కొత్తపల్లి వెంకట రత్నంగారు అభినవజయదేవుని రచనలలో శుక-సంభాషణం నవాదాన్ని గురించి, విమర్శనాత్మకంఅభివరించి శ్రీ శాస్త్రిగారి రచనా చమత్కృతిని, ఔచిత్యమును ప్రశంసించారు.

అభినవజయదేవ వర్ధంతి ఉత్సవములు జయప్రదం కావాలని కోరుతూ కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ, శ్రీ పింగళి లక్ష్మీకాంతం, శ్రీ కాటూరి వెంకటేశ్వర రావు, కరుణశ్రీ, శ్రీ అవుల గోపాల కృష్ణమూర్తి, దివి నరసింహాచార్యులు గారలు పంపిననందేశాలను శ్రీపాల పర్తి వెంకట సుబ్బారావుగారు చదివి వినిపించారు. శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారు తమ సందేశములో అభినవజయదేవుల అముద్రిత గ్రంథములు ముద్రితమయ్యేయేర్పాటు చేయవలసినదిగా యీ సభాముఖముగా నా అభ్యర్థన" అని కోరారు.

అధ్యక్షులు శ్రీ సుబ్బరాయశాస్త్రి గారు సమావేశమును ముగింపుచేస్తూ యశకాయులయిన శ్రీ పిచ్చయ్య శాస్త్రిగారి మొదల వారి పుత్రులకే కాక, మిత్రులకు, తదితర పెద్దలకు కూడ ఉన్న అవ్యాజమైన అనురాగం ఈ సభాముఖమున అభివ్యక్తమయినది. ఇది ఎంతటి సుకృతికో గాని లభించదు. ఇలాంటి సత్సమావేశమునకు అధ్యక్షుడై కాగలగడం కూడ నా అదృష్టంగా భావిస్తున్నాను" అన్నారు.

శ్రీ చల్లా బ్రహ్మానందంగారు వందన సమర్పణ చేసిన అనంతరం శ్రీ అయ్యగారి సోమేశ్వరరావుగారి పుత్రిక కుమారి శారద శ్రవణపేయంగా వీణాగానం చేశారు. వీణావాదన అనంతరం కళాప్రపూర్ణ శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ గాత్ర కచ్చేరి జరిగింది.

ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ సాంస్కృతిక సంఘంవారు రాజమహేంద్రవరం లక్ష్మీటాకీసులో "అజాతశత్రు" నాటకాన్ని ప్రదర్శించిన సందర్భంలో రాజమహేంద్రవరం నాటక కళాభిమానులు, పుర ప్రముఖులు, ఛేంబర్ ఆఫ్ కామర్స్‌వారు నటీనటవరానికి పురపాలక సంఘ కార్యాలయంలో సన్మానం చేశారు.

అస్సాం కాందిశీకుల పునరావాసం

శ్రీ నెహ్రూకు చటర్జీ విజ్ఞప్తి

కలకత్తా, జనవరి 1

అస్సాం లోయలో జరిగిన కల్లోలల ఫలితంగా, గృహాలను, వృత్తి వ్యాపారాలను కోల్పోయి భయందోళనకు గురయిన వారికి పునరావాసం కల్పించుటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు సత్వర చర్యలను తీసుకోవాలని, పశ్చిమ బెంగాలు స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్ సి చటర్జీ నిన్న యిక్కడ అన్నారు.

అస్సాంలోని కల్లోలత ప్రదేశాల్లో యిటీవలె పర్యటించి వచ్చిన చటర్జీ గారు, కాందిశీకుల పునరావాస విషయంపై నొక నివేదికను ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ కందజేశారు. కేంద్ర పునరావాస శాఖ మంత్రి యీ విషయంలో తగు చర్యలను తీసికోవలని కూడా ఆ నివేదికలో సూచించారు.



రెండవ బెరాస్-టెలివిజన్ అమర్చిన అమెరికా ఉపగ్రహం - దూర ప్రాంతం ఫోటోలు తీసే కెమెరాలు దీనికి అమర్చారు. ఆకారంలో 22, 952 ఫోటోలను భూమ్యో పరితల 'భాగం నుంచి అందించిన మొదటి బెరాస్‌ను పోలిఉంటుంది.

త్యాగనిరతి వల్లనే ప్రపంచం బాగుపడుతుంది

:(o):

రాజమండ్రిలో పొట్టి శ్రీరాములు గ్రంథాలయాన్ని ప్రారంభిస్తూ శ్రీ తెన్నేటి విశ్వనాథం ఉద్బోధ

రాజమండ్రి, జనవరి 1

విక్రమహాలులో పొట్టి శ్రీరాములు గ్రంథాలయాన్ని పొట్టి శ్రీరాములు మిషన్ (మద్రాసు) అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథం గత 27వ తేది ప్రారంభించారు. ఈగ్రంథాలయాన్ని పొట్టి శ్రీరాములు మిషన్‌రాజమండ్రి) శాఖ నెల కొల్పింది.

శ్రీ రెమళ్ళ సూర్యప్రకాశశాస్త్రి గారి వేదోక్త ప్రార్థనతో సభప్రారంభమైంది.

గ్రంథాలయాన్ని ప్రారంభిస్తూ "సాంఘిక సేవా కార్యక్రమాలను సాగించుటకు పొట్టి శ్రీరాములు మిషన్ రాజమండ్రి శాఖకు కమిటీ ఏర్పాటువేశామనీ, సత్యం, అహింస, సేవాధర్మం త్యాగం, అనే ఈ నాలుగు గోడలమధ్య మిషన్ పని జేస్తుందనీ శ్రీ విశ్వనాథం గారన్నారు. అధికారం లేకపోయినా అధికారాలతో ఎక్కువ సంబంధం పెట్టుకోకుండా, అధికార పూర్వకంగా సాధ్యమైనంత సంఘసేవ చేయడం ఎలాగన్నదే యీ మిషన్ చూస్తుందన్నారు.

"ఏనాటికైనా పొట్టి శ్రీరాములుకు వున్న త్యాగంవంటి త్యాగం వల్ల ప్రపంచ పరిస్థితులు బాగుపడతాయే గాని ఐక్యరాజ్య సమితివల్ల, పార్లమెంటులవల్ల కాదు. పొట్టి శ్రీరాములును తలచుకొన్నప్పుడు అధికారములో వున్నవారికి, అధికారంకోసం ప్రాకులాడేవారికి, అందరికి భేదభావాలు ద్వేష భావాలు సమసిపోవాలి పొట్టిశ్రీరాములుపేర ఉపాశన చేస్తే మనం సిద్ధి పొందుతాం, మన జన్మలు తరిస్తాయి ఎంతో కొంత సేవాభావంతో అయనపేర మనం అంతా సడుంకట్టి పనిచేయాలి. ప్రస్తుతం ఆంధ్రదేశంలో అన్నిరకాల సంస్కారాలు, సంస్కృతులు వారు శ్రీరాములుపేర పీడిత మానవసేవకు కలవాలి." అని శ్రీ విశ్వనాథంగారు పేరు ఉద్బోధించారు.

"నేపాల్ దినము"

భువనేశ్వర్ జనవరి 1

జనవరి 15న దేశమంతటా "నేపాల్‌దినము" జరుపుటకు ప్రజాసోషలిస్టుపార్టీ నిశ్చయించింది.

నేపాల్‌ప్రజల స్వాతంత్ర్యమాన్ని బలపరచే తలంపే ఆ నిర్ణయంలోని భావమని శ్రీ అశోక్ మెహతా అన్నారు.

కాకినాడ హోటల్ యజమానుల సంఘం

కొత్తకార్యవర్గం ఎన్నిక

కాకినాడ, జనవరి 1

కాకినాడ హోటలు యజమానుల సంఘంయొక్క ప్రథమ వార్షిక సర్వసభ్య సమావేశం గత 25 వ తేదిన పట్టణ కాంగ్రెసు సంఘ అధ్యక్షుడు శ్రీ తలాప్రగడ రామచంద్రరావు అధ్యక్షతను జరిగింది కార్యదర్శి నివేదిక అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు అధ్యక్షులు శ్రీ యస్ వి చారి ఉపాధ్యక్షులు, కె. వెంకటసుబ్బయ్య కార్యదర్శి, యం. గోపాలకృష్ణరావు సహాయ కార్యదర్శి, యస్. లక్ష్మీనారాయణ రావు కోశాధికారి, యం. నారాయణ రావు గారలు కార్యవర్గ సభ్యులు:- శ్రీయుతులు మహేంద్రకుమారసింగు వై శ్రీనివాసరావు, బి. రామకృష్ణ రావు, నాగూరి పిచ్చయ్య జి. సుబ్బారావు. టి శేషాచారి గారలు

ఉత్తమ రచనల సేకరణ, ప్రచురణ

హనుమాన్ జంక్షన్ పత్రికా రచయితల పూనిక

[ఆంధ్రభూమి విలేకరి]

హనుమాన్ జంక్షన్, జనవరి 1

హనుమాన్ జంక్షన్ పత్రికా విలేకరులు, మరియు స్థానిక రచయితల సమావేశం గత 29 తేది శ్రీ యం. రామమోహనరావు అధ్యక్షతన జరిగింది

ఈ నెలనించి పత్రికారచయితల సంఘం తరపున ప్రచారక సంస్థను స్థాపించాలని, నెలకు రెండు ఉత్తమ గ్రంథాలను ప్రచురించాలనీ తీర్మానించారు. ఉత్తమ రచయితలను నెలకొకసారి సన్మానించాలనీ కూడ తీర్మానించారు. పుస్తకాలను తక్కువ వెలకు ముచ్చటగా అచ్చువేయించాలని. కొత్త రచయితలను ప్రోత్సాహపరచేందుకు మంచి బాలసాహిత్యం కూడా ప్రచురించాలని తీర్మానించారు. ప్రచురణ విషయంలోను, రచయితల నుండి రచనలను సేకరించుటకు కార్యదర్శి శ్రీ యలమంచిలి కృష్ణారావును నియమించారు.

తృతీయ ప్రణాళిక కాలంలో ఏలేరు రిజర్వాయరు పథకం

:(o):

రెండు కోట్ల ఖర్చుతో లక్ష యకరాలు సాగులోకి తెచ్చే కార్యనిర్వహణ జరిగి తీరుతుందని ముఖ్యమంత్రి ఉద్ఘాటన

సామర్లకోట, జనవరి 1

తృతీయ ప్రణాళికలో అవసరమైనంత డబ్బు కేటాయింపు జరిగినా, జరక్కపోయినా, అప్పుచేసియైనా లక్ష యకరాలను సాగులోకి తెచ్చే ఏలేరు రిజర్వాయరు పథకాన్ని ప్రారంభించి తీరుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

ఏలేరు ప్రాంతీయరైతు మహాసభ డిసెంబరు 28 న పిఠాపురంలో శ్రీ మల్లిపూడి పళ్ళంరాజు అధ్యక్షతన జిల్లాపరిషత్తు హైస్కూలు ఆవరణలో జరిగింది సభకు ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుకూడ వచ్చారు ఏలేరు ప్రాంతం రైతుమహాసభ తరపున తూర్పుగోదావరి జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి మంత్రులకు స్వాగతపత్రం సమర్పిస్తూ ఆప్రాంతం రైతుల ఇక్కట్లను వివరించారు.

సభలో మంత్రి శ్రీ అల్లూరి మాట్లాడుతూ ఏలేరురిజర్వాయరు పథకానికి తృతీయ ప్రణాళికలో, 5 లక్షల రూపాయలను ఆంధ్రప్రభుత్వం లాంఛనంగా మంజూరుచేసిందని ప్రకటించారు

ఇరిగేషను చీఫ్ ఇంజనీరు శ్రీ వెంకటకృష్ణ అయ్యరుసభలో మాట్లాడుతూ ఏలేరు రిజర్వాయరుకు 1 కోటి 96 లక్షల రూపాయలు అంచనా వేయబడిందనిన్ని, ఎకరానికి 200 రూపాయలు అప్పుగా ప్రాంతీయ రైతులు ప్రభుత్వానికి ఇస్తే స్కీమును వెంటనే అమలు పరచవీలగుననీ చెప్పారు.

ఏలేరు రిజర్వాయరు పథకం అమలులోకివస్తే నుమారు లక్షయకరాలు సాగులోకి వస్తుంది.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మాట్లాడుతూ 'ఏలేరు రిజర్వాయరు పథకం అమలులోనికి వచ్చే అవకాశం పూర్వం అని శాసన సభ్యులు శ్రీ దురిశేటి గోపాలరావుగారు పదే పదే అనడం వింటున్నాను తృతీయ పంచవర్ష ప్రణాళికలో అవకాశమున్నా లేకపోయినా, ఏదో పద్ధతిని అవ్వను పుచ్చుకొనయినా యీ పథకాన్ని వెంటనే ప్రారంభించడానికి ఆంధ్ర ప్రభుత్వము కృతనిశ్చయమై యున్నది' అని ప్రకటించారు.

పిఠాపురం మండల కాంగ్రెసు సంఘం మంత్రులకు స్వాగతపత్రం సమర్పించింది.

ఏలేరు రైతుల సంఘ కార్యదర్శి శ్రీ చెరకువాడ వెంకటరత్నం వందన సమర్పణ గావించారు.

మంత్రులకు సన్మానం

రామచంద్రపురం, జనవరి 1

రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య, మంత్రులు శ్రీ అల్లూరి, పళ్ళంరాజుగారలు గత 29వ తేది ఇక్కడకు వచ్చినపుడు ఐదు వేల మంది ప్రజలు స్వాగతం యిచ్చారు.

నాయకులు ముగ్గురి హంసతూలికా విమానంలో పురవీధుల గుండా ఊరేగించారు రామచంద్రపురం సెంట్రల్ బ్యాంకులో అధ్యక్షులు శ్రీ బిక్కిన వెంకటరత్నం స్వాగత పత్రం సమర్పించారు భూమి తనఖా బ్యాంకు తరపున శ్రీ. చిగురుపాటి వీర్రాజు స్వాగత పత్రం సమర్పించారు శ్రీ పళ్ళంరాజు సెంట్రల్ బ్యాంకు అధ్యక్షి కార్యదర్శుల తైలవర్ణ చిత్రాలను ఆవిష్కరించారు.

ప్రాంతీయ భాషలకు భంగం కలుగనిరీతి హిందీ వ్యాప్తి

శ్రీలాల్ బహదూర్ శాస్త్రి అభిభాషణ

హైదరాబాదు, జనవరి 2

జాతీయ భాషగా హిందిని అభివృద్ధి చేసుకోవటం ద్వారానే భారత దేశ సమైక్యతను పటిష్టం చేసుకోవాలని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి నిన్న ఇక్కడ నాంపల్లి హిందీ ప్రచార సభలో మాట్లాడుతూ అన్నారు.

ప్రాంతీయ భాషల అభివృద్ధికి నష్టం కలుగని రీతి జాతీయ భాషా వ్యాప్తికి కృషి జరగాలనీ, హిందీ ఉర్దూభాషల పదాలు ఒకదానిలో ఒకటి నమ్మిళితమైపోవటం అభిలషణీయ అన్నారు.

జలంధర్ వైమానిక దళా కళాశాలలో విమాన ఉపదళాధిపతి శ్రీ ఆర్. దత్ తాను ఆవిష్కరించిన భారత వైమానికాని శిలావిగ్రహానికి గౌరవ వందనం సమర్పిస్తున్నారు. ఈ విగ్రహాన్ని ఆ కళాశాలలోని కర్మాగారంలోనే శ్రీ డి. యస్. జోషి అనే శిల్పిసిమెంటుతో తయారుచేసి, కంచు విగ్రహం వలె కన్పించేట్లు 'కంచురంగు' వేశారు. కళాశాల ప్రధానాధ్యాపకులు శ్రీ వి.యం. రాధాకృష్ణ కుడివైపున ఉన్నారు.

వ్యాపార సరళి

హైదరాబాద్ ధరలు

[కొత్తూరు సీతయ్యగుప్త]
(ఫోన్: 4235)
100 కిలోగ్రాముల తూకంలో
సోమవారం 2-1-1961

నన్నబియ్యం	63-00	78-00
వన్నబియ్యం కొ॥	57-00	57-00
ముతక బి॥	49-00	49-50
19 నెంబరు బి॥	52-00	54-00
24 నెం. బి॥	66-00	67-00
యస్.కె.కె. బి॥	62-50	65-00
కనుమ బి॥	59-00	59-50
డి. బి॥	60-00	61-00
కె. 12 బి॥	58-00	59-00
తెల్ల జొన్నలు	41-00	46-00
చట్టి జొన్నలు	32-75	36-50
పచ్చ జొ॥	34-00	35-50
వనుపు	95-00	105-00
కందులు	44-25	46-75
ఎర్ర కందులు	35-00	39-00
పెసలు	48-00	51-50
మినుములు	46-00	50-00
పెసగలు	48-00	51-50
ఉల్లం	34-00	43-00
మిర్చి	100-00	180-00
చింతపండు	50-00	90-00
ఉల్లిగడ్డ	18-00	26-00
గోధుమ	62-00	67-00
ఎర్ర గోధుమలు	46-00	48-00
మక్కా గో॥	68-00	70-00
కనుమలు	61-00	64-00
నువ్వులు	120-00	148-00
ఆముదాలు	65-00	66-00
పత్తిగింజలు	37-00	38-00
నూని 10 కి.గ్రా	19-75	
పెద్ద కందిపప్పు	63-00	66-00
చిన్నకందిపప్పు	53-00	55-00
మినప పప్పు	65-00	66-00
పెసర పప్పు	65-00	65-50
పెసగ పప్పు	56-00	57-00
శనిశెనగ పప్పు	43-00	45-00
అంకపప్పు	37-00	39-00
ధనియాలు	75-00	105-00
ఇలాకాయ	66-00	65-00

దేబ్బుడ భూమయ్య నారాయణ

(ఫోన్: 5260)
వెండి బంగారం నగలవర్తకులు
సిద్దంబర్ బజార్

తోలాకు బంగారం	134-40
కిలోన్ మార్కు బిళ్ళ	134-25
వెండి పండ తులాలకు	227-50
,, తు 1 కి	2-31
పట్టీలు	98-00

బొంబాయి మార్కెట్టు

ముగింపు ధరలు

బొంబాయి, జనవరి 2

వెండి రెడీ	195-75
వాయిదా	196-65
బంగారం రెడీ	114-52
వాయిదా	115-75
వజ్రపు	90-25

ప్రతి రెడీ (క్వింటల్ ధర)

బెంగాల్ దేశీ రు.	188-00- 210-50
ఉమ్రా	191-00 203-70
ధోల్లేరా	219-00 231-70
జరిల్లా	231-00 272-90
విజయాబ్రోచ్	245-00 301-00
విదేశీ	
కార్పాక్	1800-00 —
అమెరికా	1225-00 1240-00
,, (గుడ్‌మిడ్లింగ్స్)	1260-00 1280-00

నూనెగింజలు; (వాయిదా)

ఆముదాలు (మే)	176 87
వేరుసెనగ (ఫిబ్రవరి)	218-25
ప్రత్తి గింజ (ఫిబ్రవరి)	95-00
అవిశె (మే)	96-00
నూనె గింజలు (రెడీ)	
వేరుసెనగ (నిజాం)	40-00
,, పెదవి	45 25
కోర మాంటలీ	47-25
అవిశె (పెదవి)	59-87
(విన్నవి)	88-00
ఆముదాలు (మద్రాసు)	84-75
(పెదవి)	84-00
వేరుసెనగ నూనె,, (రెడీ)	19-50
వేరుసెనగనూనె (తిరుచంబరు)	—
(జనవరి)	19-50
(ఫిబ్రవరి)	19-75
అవిసినూనె (రెడీ)	18-00
ఆముదం మొదటి పట్టు	15-60
రెండవ రకం	16-25
కొబ్బరి నూనె	26.75
కర్పూరం (రెడీ)	20-00
లవంగాలు (,,)	250-00
మిరియాలు (,,)	210-00
పొదరసం (,,)	2425-00
బనిజాలు (రెడీ)	
రాగి (తుక్కు)	198-00
సీసం	69-00
తుత్తునాగం	165-00
తగరం	114-50
(డిసెంబరు)	—
జనవరి	120-00
ఆర్జెంటీన్ (రెడీ)	
150 డి ఇటలీ	18-50
120 ,,	18-28
150 డి జపాను	15-48
120 ,,	18-28

జాతీయాభివృద్ధికి భావనగర్‌లో చర్చలు

[1వ పేజీ తరువాయి]

వైదేశిక తీర్మానంలో చైనా సరిహద్దు సమస్య, కాంగో కల్లోలం, లావోస్ అంతర్యుద్ధం, నేపాలు పరిణామాలు, అప్రరాజ్యాల వైఖరులు, ఐక్యరాజ్య సమితి కార్యక్రమాలు, వలసవాద సమస్యలు, గోవా పరిస్థితి, అణ్వస్త్ర నిర్మాణంలో పోటీలు, నిరాయుధీకరణ సమస్య ప్రస్తావనకు రాగలవంటున్నారు.

జాతీయాభివృద్ధి

రాయపూర్ సమావేశం సూచించినట్లు ఆహారపరార్థాల్లో స్వయం పోషక శక్తి, లఘు పరిశ్రమలు, ప్రాతివదికన పరిశ్రమల స్థాపన, జాతీయాదాయాన్ని కనీసం 24శాతం పెంచే సత్ఫలాల నిర్వహణ మొదలగు అంశాలకు ఈ భావనగర్ మహాసభలో ప్రాధాన్యత లభిస్తుంది.

కార్యవర్గం ఎన్నికలు

21 మంది ఉండగల నూతన కార్యవర్గంలో 7 గురిని మహాసభ ఎన్నుకోవలసి వుంది. ఈ స్థానాలకు పోటీ చెయ్యాలని "సామ్య వాద వర్గం" ప్రయత్నిస్తున్నది. కేంద్ర ఎన్నికల సంఘానికి బాళిగావున్న ఒక్క స్థానం సమస్యకు అభిజ్ఞులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. రాయపూర్‌లో ఈ స్థానానికితీవ్రమైన పోటి జరిగి ఆంధ్ర మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, పశ్చిమ బెంగాలు ప్రతినిధి శ్రీ అతుల్య ఘోష్‌కుల్ల సమానంగా ఓట్లు వచ్చి నందున, ఈ సమస్య వాయిదా పడిన సంగతి మీ పాఠకులు తెలిసిందే.

కార్యకర్తలకు శిక్షణ

రాయపూర్ సభలో ఏర్పాటైన ఉపసంఘం కనీసం 50 వేల మంది కాంగ్రెసు కార్యకర్తలకు వివిధ కార్యకలాపాలలో ఉన్నత శిక్షణ నిచ్చి; కాంగ్రెసు తరపున ప్రజలలో పని చేయడానికి వినియోగించాలని సిఫారసు చేసిందని తెలియ వచ్చింది. ఈ నివేదికను కూడా 4వ తేదీన విషయ నిర్ణాయక సంఘంచర్చిస్తుంది ఈ ఉప సంఘం సిఫారసులను బట్టి దేశంలో 5 ప్రాంతీయ శిక్షణసంస్థలు 500 ఉప కేంద్రాలు నెలకొల్పవలసి వుంటుంది. ఇందుకు రూ. 18 లక్షలు ఖర్చు కాగలదట.

కాంగ్రెసు సంస్థలలో గాని శాసన సభలలో గాని అధికార పదవులకు ఎన్నికకాదలచిన వారు నిర్బంధంగా శిక్షణ పొంది, సర్టిఫికెటును చూపించ వలసిన వుంటుందనే నిబంధనను ఈ ఉప సంఘం సూచించింది.

మహాసభల మహానగరం

అఖిలభారత జాతీయ కాంగ్రెసు 66వ మహాసభలకు శ్రీ॥ శ్రీ॥ సర్దార్ పట్లభాయిపటేల్ పేరిట ఇక్కడ నిర్మితమైన "పెద్దరు కుటీరాల, చలువ పందిళ్ళ" మహానగరం నేటి ఉదయంనుంచి తండోపతండాలుగా వస్తున్న ప్రతినిధులతో కళకళలాడడం ఆరంభమయింది.

లక్షా అరవై అయిదువేల జనాభాగల భావనగర్ మాజీ సంస్థానంలో ఇదొక అపూర్వ, చారిత్రక ఘట్టం. ఈ సర్దార్‌నగర్ మొత్తం 100 ఎకరాల మేర ఆక్రమించుకుంది. శ్రీ యు. ఎన్. ఢెబర్ నిన్న స్వయంగా ఏర్పాట్లన్నీ పరిశీలించి సంతృప్తి వెల్లడించారు.

సభాపేటిక

బహిరంగసభ జరిగే వేదికను గులాబి పుష్పాకారంలో నిర్మించారు. దానిపైన వెనుకభాగాన గాంధీజీ ఆలోచనా ముద్రలోవున్నట్లు చిత్రించారు. ఈ చిత్రం సభాస్థలిలో నిట్టనిడివ నున్న వారికి కూడా నేత్ర పర్వంగా దోస్తుకం కాగలంతపెద్దది.

సభాప్రాంగణ సింహద్వారం ముందు సర్దార్‌పటేల్ నిలువెత్తు విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. బహిరంగ సభకు పట్టేమూడు సింహ ద్వారాలకు ఎదుట మధ్యగా పటేల్ విగ్రహం వుంది, ఒక వైపున శ్రీ ఠక్కర్ బాపా, మరో వైపున శ్రీ దర్బార్ గోపాల్‌దాస్‌ల విగ్రహాలు ఉన్నాయి. శ్రీ గోపాల్‌దాస్ గుజరాత్ సంఘసేవకులలో ప్రసిద్ధులు.

విషయ నిర్ణాయక సభలో ప్రతినిధు లందరూ పాల్గొనడానికి వీలుగా ఒక ప్రత్యేక ప్రాంగణాన్ని 7000 మంది పట్టేటట్లు నిర్మించారు.

సర్వ సమానత

ఇతర కాంగ్రెసు మహాసభలకు భిన్నంగా అగ్రనాయకులకుసామాన్య ప్రతినిధులకు ఒకేచోట, ఒకే తరహా సమష్టి విడుదులను ఏర్పాటు చేయడం ఈ సభ విశిష్టతల్లో ఒకటి.

నేటి మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో బొంబాయి నుంచి రానున్న అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డికి ఘన స్వాగతం యిచ్చి ఊరేగింపుతో తీసుకువస్తారు. నెహ్రూజీ కూడా నేడే వస్తున్నారు. అగ్రనాయకు లిక్కడ 8 రోజులుంటారు.

ఈ సభల కాలంలో తంత్రిప్రసారం కావలసిన లక్షలాది మాటలను వెంటవెంటనే గమ్యస్థానాలకు చేర్చడానికి తపాలా, తపాలాశాఖవారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఏమహా నగరంలోను లేనంత పెద్ద తంతి కార్యాలయం, సిబ్బంది ఇప్పటికే కుటీర మయనగరంలో ఉండడం మరొక విశేషం.

కార్యక్రమం

అఖిలభారత కాంగ్రెసు కార్యాలయం తూర్పు సిబ్బందితో ఇక్కడ పనిచేస్తున్నది. ఈ సచివాలయం వార్తలసుబట్టి మహాసభల కార్యక్రమం ఈ దిగువ విధంగా వుంటుందని తెలుస్తున్నది.

జనవరి 3 — మంగళవారం — కాంగ్రెసు కార్యవర్గ సమావేశం. 4 బుధవారం (ఉదయం) పతాకావిష్కరణ (సాయంత్రం): విషయ నిర్ణాయక సంఘ సమావేశం. 6, 7 తేదీలలో మహాసభలు బహిరంగ సమావేశాలు.

పరిశ్రమలలో బోనస్ పథకం

శ్రీ భాయివర్మ అభినందన

ఇండోర్, జనవరి 2

దేశంలో, వివిధ పరిశ్రమలలోని కార్మికులలో బోనస్‌ను నిర్ణయించేందుకై, కేంద్ర ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించటం శ్లాఘనీయమైన విషయమని, భారత జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ రామ్‌సింగ్ భాయివర్మ, నేడిచ్చట పత్రికా విలేఖరులతో అన్నారు.

దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే, ప్రత్యేకమైన బోనస్ పథకం వుండాలికాని, న్యాయస్థానాల తీర్పుల నాధారంగా తీసుకోరాదని వారన్నారు.

మధ్యప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధిని గూర్చి ప్రసంగిస్తూ, పరిశ్రమలలో ధనాన్ని వెచ్చించేందుకై పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారు, కాని ప్రభుత్వమే వారికి ప్రోత్సాహమొసంగటం లేదనివారు విమర్శించారు.

ఆస్థాన కవికి జోహార్లు

రాష్ట్రంలో పలుచోట్ల సంతాపసభలు

విజయవాడ, జనవరి 1

ఆస్థానకవి శ్రీ శ్రీపాదకృష్ణ మూర్తిశాస్త్రి గారు రచించిన గ్రంథాలను చదివి ఒక్క చేతి మీదుగా వ్రాయడానికి అర్ధ శతాబ్దం పడుతుందంటూ శ్రీపాదవారి కవితా వైశిష్ట్యానికి ఆచార్య శ్రీ పింగళి లక్ష్మీకాంతం జోహారు లర్పించారు.

"వారి శిష్యులమని చెప్పుకోవటం మాకు గర్వకారణమే (అయినా, అది సముచితం కాదన్నారు. చళ్ళపిళ్ళ వారికి, శ్రీ పాదవారికి సడిచిన సాహితీ వివాదాన్ని ద్రోణార్జున యుద్ధంగా ఉదహరించిన చళ్ళపిళ్ళ వారి మాటను ఉటంకించి, శ్రీ పాదవారు బోళావ్యక్తి అని జోహారులర్పించారు.

విజయవాడ దివ్యజ్ఞాన సమాజం మందిరంలో విజ్ఞాన సమితి వారేర్పాటుచేసిన సంతాప సభలో ఇంకా పలువురు పాల్గొన్నారు.

శ్రీ దోమా వెంకటస్వామి గుప్త ఆస్థానకవిపై తాము రచించిన పద్యాలను చదివారు.

తొలి ఆంధ్ర దినపత్రిక 'నాతమి'ని పడిపిన శ్రీ పాదకు పత్రికా రచయిత శ్రీ తుర్లపాటి వెంకట కుటుంబరావు జోహారు లర్పించారు.

విన్నకోట మాధవరావు, అక్కపెద్ది సత్యనారాయణ, మల్లెల శ్రీరామమూర్తి, పైడిపాటి సుబ్బరామశాస్త్రి గారలుకూడ సభలో ప్రసంగించారు.

సీతాఫల్ మండీలో

స్థానిక కళాకేంద్రం వారు గత 30 తేది సంతాపసభ జరిపారు. ఈ సభకు శ్రీ కృష్ణమాచార్యులు అధ్యక్షత వహించారు.

శ్రీ శ్రీ పాద మరణం పట్ల సంతాప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలిపే తీర్మానాన్ని కార్యదర్శి శ్రీ చలపతిరావు ప్రవేశ పెట్టారు. శ్రీ పాదవారి ఇంటిని సాహిత్య పరుల యాత్రాస్థలంగా మార్చేందుకు వీలుగా ప్రభుత్వం అయిల్లును ఖరీదు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు.

దేశ ఐక్యతా పరిరక్షణకు ప్రజలు ప్రతిన పూనాలి

ప్రధాని నెహ్రూ నూతన సంవత్సర సందేశం

బొంబాయి, జనవరి 1

సర్వశక్తులూ దారపోసి దేశ సమైక్యతను కాపాడగలమని ప్రజలందరూ నూతన సంవత్సర శపథంతీసుకోవాలని ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నేడు విజ్ఞప్తి చేశారు.

నేటి సాయంకాలం తౌపాతీ మైదానంలో ఒక బహిరంగసభలో ప్రధాని ప్రసంగిస్తూ చేసిన శిశ నిమిషాల ప్రసంగంలో ఎక్కువగా దేశ సమైక్యతను గురించే ఉద్బోధించారు.

శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో ఇలా అన్నారు: "దేశ పురోభివృద్ధి కోసం మనం తలపెట్టిన పంచవర్ష ప్రణాళికలు, తదితర పథకాలన్నింటికంటెకూడా దేశ సమైక్యతే ఎక్కువ విలువైనదని నేను భావిస్తున్నాను. క్షణక్షణం మారుతున్న ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా నేడు మనం అతి ముఖ్యంగా భావించ వలసిన సమస్య దేశ సమైక్యత, ఆసియాలో, మరికొన్ని ఖండాలలో దేశీయులఐక్యత వల్ల అనేక విప్లవ పరిణామాలు జరిగాయని రుజువయింది.

"ప్రజాస్వామిక ప్రభుత్వాలను కూలద్రోసి అనేక దేశాలలో సైనిక ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. కాని భారత దేశం మాత్రం స్వాతంత్ర్య ప్రకాశభాసమానమైన దివ్యజ్యోతిగా నిలబడి వుంది. ఈ జ్యోతి సర్వదా ఇలానే వెలుగుతూండాలంటే ప్రజల మధ్య సమైక్యభావం పాదుకొనడం అవసరం."

విరుద్ధ తుఫానులు

ప్రధాని తమ ప్రసంగం కొనసాగిస్తూ: "మన మిత్రులు ప్రమాదభరితమైన ప్రపంచంలో నివసిస్తున్నాము. పరస్పర విరుద్ధ, విద్వేష ఉరూమారుతాలు వస్తున్నాయి. అగ్రరాజ్యాలు పరస్పర విరోధ కక్షుల తుఫానులకు సాయపడుతున్నాయి. లావోస్, కాంగో ఇందుకు ఉదాహరణలు. ఇలాంటి తరుణంలోనే ప్రజలు సమైక్యంగా వుండాలి. లేకపోతే ఇతర దేశాలలో జరుగుతున్న విషపరిణామాల ప్రభావం మన దేశంమీద కూడా పడుతుం" దని హెచ్చరించారు.

జాతీయా భావం

"భారత దేశం ప్రజాస్వామిక సామ్యవాదాన్ని అనుసరించాలని నిశ్చయించుకుంది. ప్రజాస్వామ్యం కులతత్వాలకు అతీతమైన సర్వసమానత ప్రాతిపదిక గానలది. స్వాతంత్ర్యానంతరం 13 ఏళ్ళు గడచినా మనలో వాస్తవిక జాతీయత– భారత జాతీయత జాగరితం కాకపోవడం నాకు బాగా విచారంగా వుంది. సిక్కు జాతీయత, క్రైస్తవ జాతీయత, ముస్లిం జాతీయత వంటి అనే కానేక జాతీయతలున్నట్లు ప్రజలు వ్యవహరిస్తున్నారు. నిజానికి ప్రపంచంలోనైనా ఒకే జాతీయత వుండాలి. మన దేశంలో "భారత జాతీయత"కు తప్ప మరి దేనికీస్థానం ఉండరాదని కూడా శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

తరువాత ప్రధాని జాతీయ ప్రణాళికలను గురించి, ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మేళ్ళను గురించి వివరించారు.

శ్రీ నెహ్రూ తమ ప్రసంగం ముగిస్తూ "పరకక్షుల్ని భారతు విముక్తుల" లను గురించి ప్రస్తావించారు "వారి వాక్యాలకు కాలదోషంపట్టింది. ఈ విమర్శకులు 1961 లో నివసిస్తున్నారో 1661 లో నివసిస్తున్నారో? ఈ ప్రపంచ గమనాన్ని వారు గమనిస్తున్నా రా? వారు అణుయుగంలో జీవిస్తూ కూడా మానసికంగా పాతభాండన వైఖరులను కలిగి యుండడం దురదృష్ట కరం" అని నెహ్రూ విమర్శించారు.

ఆంధ్ర పై మద్రాసు విజయం

(0)

దక్షిణ మండలం రంజీ క్రికెట్ పోటీ

గుంటూరు, జనవరి 2

మూడు రోజులు జరిగిన దక్షిణ మండల రంజీట్రోఫీ క్రికెట్ పందెంలో మదరాసు అంధ్ర పై ఒక యిన్నింగ్ 87 పరుగుల తేడాతో విజయాన్ని సాధించింది.

రెండవ యిన్నింగ్స్‌లో 64 పరుగులతో ఆంధ్ర అవుట్ అయింది.

అజరుద్దీన్ 27;

మదరాసు:- 204 (మొదటి యిన్నింగ్స్‌లో నాలుగు వికెట్ల నష్టానికి) ఆంధ్ర 53 మరియు 64.

కర్నూల్లో ఆయుర్వేద విశ్వకళా పరిషత్తు

(0)

ప్రణాళికా మంత్రికి ఆయుర్వేద మహామండలి సూచన

హైదరాబాదు, జనవరి 2

కర్నూలు కేంద్రంగా ఆయుర్వేద విశ్వకళా పరిషత్తు నెలకొల్పాలని శ్రీశైలం కొండపరిసరాలలో లభించే అమూల్యమైన ఔషధీ సంపదను సేకరించి సద్వినియోగపరచాలని ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ప్రతినిధి వర్గం గత 29 తేదీ ప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డిని కోరారు.

ఈ రాయబార వర్గానికి శ్రీరామానుజస్వామి నాయకత్వం వహించారు తృతీయ ప్రణాళికలో ఆయుర్వేద వైద్యం అభివృద్ధికి అనుసరించ వలసిన ఒక పథకాన్ని సూచిస్తూ వారొక విజ్ఞప్తికనుగూడా సమర్పించారు.

శ్రీశైలం ఆలయం ప్రాంతపు అరణ్యాలలో అమూల్యమైనవనమూలికలు న్నాయనీ, అవి దంగా వైద్యశాస్త్రరీత్యా గూడా శ్రీశైలం ప్రపంచ ప్రఖ్యాతం కాగలదన్నారు. ఆయుర్వేద వైద్యమును అల్లోపతి వైద్యంతో సమ్మిళితం చేసి యోగ్యతం తగదని వారు సూచించారు.

కర్నూలు ప్రధాన కేంద్రంగా ఆయుర్వేద విశ్వకళా పరిషత్తు నెలకొల్పాలనీ దీనికి అనుబంధంగా కళాశాలలు నడపాలనీ, వ్యవస్థాపన వ్యయం క్రింద 50 వేలు, ఏటేటా వ్యయం క్రింద 50 వేలు మంజూరు చెయ్యాలనీ కోరారు.

రాజకీయాల కంటె సాంఘిక సమస్యలే ప్రధానం

బొంబాయిలో ప్రధాని నెహ్రూ అభిభాషణ

బొంబాయి, జనవరి 1

"దేశం, ఎదుర్కొంటున్న అనేక సాంఘిక సమస్యలను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వానిదే" అని శ్రీ నెహ్రూ నేడిచట వికలాంగుల కేంద్రానికి శంకుస్థాపనచేస్తూ అన్నారు.

రాజకీయ సమస్యలన్నివున్నా, నిజమైనవి సాంఘికసమస్యలేనని, వాటికి దోహదమయ్యే కారణాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు.

ఒక పర్గంవారు సాంఘిక చెడు నుల్ని నివారించేందుకు ప్రయత్నిస్తుండగా వేరొక వర్గం వారు సమస్యల్ని సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. అని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీమతి ఫతేమా ఇస్‌మాయిల్ అధ్యక్షతన నిర్వహింప బడుతున్న వికలాంగుల సంస్థకృషిని శ్రీ నెహ్రూ అభినందించారు.

ప్రధాని వాహ్వానిస్తూ శ్రీమతి ఫతేమా ఇస్‌మాయిల్ "ఈ కేంద్ర భవన నిర్మాణానికి పడకొండు లక్షలవుతుందనీ, విశేష సహాయాలు, గ్రంథాలయము ఈ సంస్థ కనుబంధంగా ఉండగలవ"ని అన్నారు.

నేపాలులో ఎన్నికలు జరిపించాలి

నేపాల్ కాంగ్రెసు అభ్యర్థన

ఖాట్మండు, జనవరి 1

నేపాలురాజు అన్నిఅధికారాలను హస్తగతం చేసుకోవటంపై, నేపాలు కాంగ్రెస్ కార్యాలయం నిన్న అసమ్మతి తెలుపుతూ వెంటనే దేశంలో ఎన్నికలు జరిపించాలని కోరారు.

కార్యాలయ కార్యదర్శి శ్రీ బసుదేవ్ రిమాల్ ఈప్రకటనను విడుదలచేశారు

న్యాయనిర్ణయం చేయవలసింది ప్రజలనీ, దేశంలో ఎన్నికలు జరిపితే నేపాలు కాంగ్రెస్ విజయతథ్యమనీ ఆయన అన్నారు.

విచక్షణలేకుండా నాయకులందరినీ విడుదల జేయటాన్ని ఆ ప్రకటనలో ఖండించారు. అవకాశవాదులపై ఆధారపడకూడదన్నారు.

ఖాట్మండు నగరమధ్యలో కొన్ని వార్తాపత్రికలను బహిరంగంగాతగుల బెట్టేశారు. ఈ పత్రికలన్నీ నేపాలు కాంగ్రెస్‌ను గతపదిరోజుల నుంచీ విమర్శిస్తూ, ఈకాంగ్రెసుసుదీ సెంబరు 19వ రాజు బర్తరఫ్ చేయటాన్ని సమర్థించాయి.

ఈ తగులబెట్టడం సందర్భంలో సమిగూడిన జనాన్ని అవకాశంగా తీసుకొని కొన్ని కరపత్రాలు పంచిపెట్టారు. ఒకరిని పోలీసులు అరెస్టు చేశారు.

ఉద్యోగుల ప్రభుత్వభీమా పథకం

హైదరాబాదు, జనవరి 2

గత నవంబర్ నెలలో, కార్మికులకు అన్వస్థత సౌకర్యం క్రింద రు. 61,617-60 లను, ప్రసూతి సౌకర్యం క్రింద రు. 6829 లూ, గాయాలు తగిలిన పని వారలకు రూ. 7978-58 లను చెల్లించింది. ఉద్యోగుల ప్రభుత్వభీమా కార్పొరేషనులలో ఈ నెలలో మొత్తం 419 మంది కార్మికులు సభ్యులుగా చేరారు. 459 ప్రసూతిలకుసంబంధించి తెలియజేశారు.

సమితుల ఒరవడిలో పురపాలనా సంస్కరణ

(0)

పెద్దాపురం సన్మాన సభలో ముఖ్యమంత్రి ప్రకటన

పెద్దాపురం, జనవరి 2

"పంచాయతీ సమితుల పరడిపలోని పురపాలనా వ్యవస్థలో కూడా త్వరలోనే మార్పుతీసు కోస్తామని పెద్దాపురం పురపాలక సంఘం జరిపిన సన్మాన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రకటించారు.

పెద్దాపురం పురపాలక సంఘం తరపున ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, అటవీ శాఖ మంత్రి, శ్రీమల్లిపూడి పల్లంరాజు గారలకు గత 28వ తేదీన సన్మానం జరిగింది. పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ ముప్పన రామారావు మంత్రులకు స్వాగత పత్రం సమర్పించారు. పట్టణ కాంగ్రెసు సంఘం తరపున డాక్టరు సి. తిరువెంగళాచారి, యువజన కాంగ్రెసు తరపున శ్రీ బద్దు రాము మోహనరావు గారలు కూడా సన్మాన పత్రాలు సమర్పించారు.

"చేనేత వారంతా సహకార సంఘాలను ఏర్పరచుకొంటే ప్రభుత్వం సర్వవిధాలా తోడ్పడుతుందని గూడ ముఖ్యమంత్రి అన్నారు.

సభలో శ్రీ అల్లూరి మాట్లాడుతూ, "ఒక సంవత్సరంన్నర క్రితం నేను యూరపు దేశాలను సందర్శించాను. రష్యాలో ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యం అసలేలేదు. మొన్నటి అమెరికాఖామాత్యుని బర్తరఫ్ జేసారు. అంబేరస్యాలో ఆహారసమస్యహస్తగతం పరిష్కరించ బడలేదన్న మాట" అన్నారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రామలింగరాజు, జిల్లా కలెక్టరు శ్రీ ప్రకాశరెడ్డి పోలీసు, సూపరింటెండు శ్రీ మహేంద్ర రెడ్డి డాక్టరు చేతన వెంకట్రాజు శ్రీ సండూరి విజయభాస్కర్ శ్రీ పర్వతవు గురాజు శ్రీ ఆరోట రామస్వామి శ్రీ రాజపత్రవాయి వెంకట కృష్ణంరాజ బహద్దూర్, శ్రీ రాజా బి. వి. చిన్నరావు మొదలగువారు సభలో పాల్గొన్నారు.

డాక్టరు సి. తిరువెంగళాచారి గారి వందన సమర్పణతో సభ ముగిసింది. తర్వాత శ్రీ ముప్పన చిన అంకయ్య సోదరుల భవనంలో మంత్రులకు పురప్రముఖులకు విందు జరిగింది.

ఫ్రాన్సులోని సూడాన్ రాయబారి నిష్క్రమణ

స్వదేశంలో అణ్వస్త్రాల ప్రయోగాలకు నిరసన

ఖార్టూమ్, జనవరి 2

ఫ్రాన్సునుండి రాయబారవర్గాన్ని ఉపసంహరించుకోడానికి సూడాన్ ప్రభుత్వం నిశ్చయించిందని ఆ ప్రభుత్వ ప్రతినిధి మేజర్ జనరల్ మహమ్మద్ అలీ ఖరీద్ నిన్న ఇక్కడ వెల్లడించారు.

ఆ దేశం సహారా ఎడారిలో మూడవసారి అణ్వస్త్రాన్ని ప్రయోగించినందుకు, మరికొన్ని ప్రయోగించ నిశ్చయించి నందుకు నిరసన సూచనగా మాము ఈ పని చేస్తున్నట్లు ఆయన వివరం చేశాడు.

వావిలాల నాయకత్వాన ఢిల్లీకి రాయబారవర్గం

(0)

పోచంపాడు ప్రాజెక్టు సత్వరసాధనకు ప్రణాళికా సంఘాన్ని ఒప్పించడానికి

("ఆంధ్ర భూమి" ప్రతినిధి)
హైదరాబాదు, జనవరి 2

డిసెంబరు 30న ఇక్కడ సమావేశమైన రాష్ట్ర నీటిపారుదల సలహా సంఘం వారు గోదావరిపై పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరగా ఆమోదించాలని ప్రణాళికాసంఘాన్ని ఢిల్లీలోని తదితర అధికార్లనూ అభ్యర్థించడానికి ఏడుగురు సభ్యులతో ఒక రాయబార వర్గాన్ని పంపడానికి నిశ్చయించింది.

ఈ రాయబార వర్గానికి శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య నాయకత్వం వహిస్తారు. త్రియుతులు బల్లల మర్రి వెంకటేశ్వర్లు, బి. సరసింగ రావు, పెంగల్ రాయ నాయుడు, ఎల్. లక్ష్మణదాసు ప్రభృతులు ఇందులో సభ్యులు.

ఈ సమావేశానికి రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు

కృష్ణా గోదావరి నదీ జలాల పంపకం విషయంలో 1951లో జరిగిన ఒప్పందాన్ని తిరగతోడే ప్రయత్నాన్ని విరమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ సలహా సంఘం వారు మరో తీర్మానాన్ని ఆమోదించారు.

అయితే రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ వల్ల జరిగిన మార్పులకు అనుగుణ్యంగా ఈ ఒప్పందానికి అవసరమైన మార్పులు చేర్పులు చేసేంత వరకు దాన్ని పునః పరిశీలించకూడదని తీర్మానంలో అనుమతించారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం పోచంపాడు ప్రాజెక్టును రెండవ ప్రణాళికలో చేర్చాలని అభ్యర్థిస్తూ ఇదివరకే ఢిల్లీకి విన్నవం చేసింది' రాష్ట్ర మూడవ ప్రణాళికలో ఇందు నిమిత్తం రు. 4 కోట్లు కేటాయించారు. యీ ప్రాజెక్టుకు మొత్తంయా. 17 కోట్లు కావాలి.

కివులో యుద్ధ విరమణ

(1వ పేజీ తరువాయి)

లో మొన్నరాత్రి దిగి నిన్న బెడియింకాలో రాష్ట్రం వైపుగా బయలుదేరి వెళ్లారు. సైనికులు వంతెనను ధ్వంసం చేయకుండా సమితి సైనికులు ఆపుచేసింది.

నిన్న మధ్యాహ్నం వరకు ఆ వంతెన లుమంబా సైనికుల అధీనంలోనె ఉంది. దానిని వశం చేసుకోడానికి లుమంబా అనుయాయులు తీవ్రంగా పోరుతున్నారు.

ఘంగుగు వంతెన దగ్గరవాండా ఉరుండే, కాంగోకు సరిహద్దుగా యికావూకుగా కిలోమీటర్ల దూరంలో ఉంది.

సమితి ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్, ఉన్నత కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డుకు నూతన పరిస్థితులను వివరించి కొత్త పుత్తరువుల కోసం ఎదురుచూస్తున్నారు. కాంగో అధ్యక్షులు శ్రీ కసవుబూతో కూడా తదయాళ్ సంప్రదిస్తున్నాయి.

పస్తున్నవారు బెల్జియన్ గారి సమ్మతం దళాలమకొని కివూరాష్ట్ర సైన్యం కాల్పులు ప్రారంభించిందని కాల్పులు నిన్నటిమధ్యాహ్నం వరకు సాగుతున్నాయని, తెలిసింది.

స్థానికకాలమానం ప్రకారం మధ్యాహ్నం 2, 3 గంటలకు పరిస్థితి కిటాసైన్యం చేతిలోనే వుందని అక్కడ కొనూఉన్న సమితి వైద్యదయాళం ఆ సంఘర్షణలో ఎలాంటి దోష్యం కల్పించుకోలేదని సమితి ప్రకటకర్త ఒకరు వెల్లడించారు.

పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉందనికూడ ఆయన అన్నారు.

9వ సంయుక్త వారం!
ఎకల్ ప్రొడక్షన్స్